# హైదరాబాద్ పల్స్
జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...



విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్ జాతీయ తెలుగు దినపత్రిక

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాడ్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

- Dr. RAHUL KUMAR 9989834020
- K. Naveen Kumar 94406 53413

www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad



సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 99 | పేజీలు : 08 | గురువారం | 16-04-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.




## కాంగ్రెస్ పార్టీ పట్టు కోల్పోయింది


రేవంత్ రెడ్డిపై కాంగ్రెస్ పార్టీ పట్టు కోల్పోయింది: జీవన్ రెడ్డి

ఎమ్మెల్యేలకు రేవంత్ రెడ్డి కనీసం అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని విమర్శ

కాంగ్రెస్ పార్టీని రేవంత్ రెడ్డి ఖతం చేస్తున్నాడని ఆగ్రహం

రేవంత్ రెడ్డి లాంటి వ్యక్తి కేసీఆర్ కాదన్న జీవన్ రెడ్డి

కేసీఆర్‌కు ప్రజలు అంటే గౌరవం ఉందని వ్యాఖ్య



## 43 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు

హైదరాబాద్ సహా పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ హెచ్చరిక

తెలంగాణలో పలు ప్రాంతాల్లో 43 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు

రానున్న మూడు రోజుల్లో ఒకటి నుంచి రెండు డిగ్రీలు పెరిగే అవకాశం

వడగాలులు వీచే జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ



## నా కారునే తనిఖీ చేస్తారా?

కేంద్ర బలగాలపై మమత ఫైర్

తన కారును కేంద్ర బలగాలు తనిఖీ చేసేందుకు ప్రయత్నించాయని మమత ఆరోపణ

టీఎంసీ నేతల వాహనాలనే ఎందుకు తనిఖీ చేస్తున్నారని ఎన్నికల సంఘంపై ఆగ్రహం

ప్రధాని, హోంమంత్రి కార్లను కూడా తనిఖీ చేస్తారా అని సూటి ప్రశ్న

కేంద్ర మంత్రులు డబ్బులు పంచుతున్నారని, ఈసీ చర్యలు తీసుకోవాలని డిమాండ్

కేంద్ర బలగాల వాహనాల్లో డబ్బు వస్తోందని సంచలన వ్యాఖ్యలు

## సీఎం రేవంత్ రెడ్డికి ప్రజాస్వామ్యం అంటే డబ్బే: బీజేపీ ఎంపీ

## ప్రతి పనికి టైమ్‌లైన్ నిర్ణయించి పని చేయాల్సిందే: మంత్రి తుమ్మల

## ముందుండి ఉద్యమాన్ని నడిపిస్తారు

అదే జరిగితే కేసీఆర్ ముందుండి ఉద్యమాన్ని నడిపిస్తారు: బీజేపీకి కేటీఆర్ హెచ్చరిక

మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతిస్తామన్న కేటీఆర్

డీలిమిటేషన్ బిల్లు పేరుతో దక్షిణాదికి అన్యాయం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరిక

బీజేపీ తెలంగాణకు ఎప్పుడూ మంచి చేయదని విమర్శ



**హైదరాబాద్ పల్స్,హైదరాబాద్**

నియోజకవర్గాల పునర్విభజన బిల్లులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగితే కేసీఆర్ ముందుండి ఉద్యమాన్ని నడిపిస్తారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. డీలిమిటేషన్ బిల్లు పేరుతో మనకు అన్యాయం జరిగితే కేసీఆర్ నాయకత్వంలో ఉద్యమం

## ఆపకపోతే ఉద్యమం ఉద్ధృతం

బలవంతపు భూసేకరణ ఆపకపోతే ఉద్యమం ఉద్ధృతం: వికారాబాద్‌లో కల్వకుంట్ల కవిత గర్జన

పరిగి ప్రాంత రైతుల నుంచి సాగు భూములను లాక్కుంటున్నారంటూ కవిత ధర్నా

అన్నదాతల పొట్ట కొట్టడం అన్యాయమని వ్యాఖ్య

రైతుల సమ్మతి లేకుండా ఒక్క ఎకరా భూమి కూడా తీసుకోవడానికి వీల్లేదన్న కవిత



**హైదరాబాద్ పల్స్,హైదరాబాద్**

పారిశ్రామికీకరణ పేరుతో పరిగి ప్రాంత రైతుల నుంచి బలవంతంగా సాగు భూములను లాక్కుంటున్నారంటూ తెలంగాణ

## కేసీఆర్ సంపూర్ణ మద్దతు

మహిళా రిజర్వేషన్ బిల్లు, డీలిమిటేషన్ బిల్లులపై కేసీఆర్ నిర్ణయం

మహిళా రిజర్వేషన్ బిల్లుకు కేసీఆర్ సంపూర్ణ మద్దతు

డీలిమిటేషన్ బిల్లును పరిశీలించాకే నిర్ణయం ఉంటుందని వెల్లడి

దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాల విషయంలో రాజీపడబోమని వెల్లడి



**హైదరాబాద్ పల్స్,హైదరాబాద్**

భారత ప్రభుత్వం నేడు పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల పునర్విభజన బిల్లులపై మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పందించారు. ఎర్రవెల్లిలోని తన నివాసంలో పార్టీ సీనియర్ నాయకులు

## సత్యసాయి జిల్లాలో భారీ పేలుడు..

**ఐదుగురి మృతి... 12 మంది పరిస్థితి విషమం**

సత్యసాయి జిల్లా కదిరిలో భారీ పేలుడు

డిటోనేటర్లు, గ్యాస్ సిలిండర్లు పేలడంతో ఘటన

ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే మృతి

20 మందికి తీవ్ర గాయాలు

క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రి సత్యకుమార్ ఆదేశం



## ఇక పంపబోమని చైనా చెప్పింది


ఇరాన్‌కు ఇక ఆయుధాలు పంపబోమని చైనా చెప్పింది: ట్రంప్

తమ మాట విని చైనా వెనక్కి తగ్గిందన్న ట్రంప్

హర్మూజ్ ను ఇక మూసి ఉంచడం జరగదని ఉద్ఘాటన

హర్మూజ్ ను తెరిచే ప్రయత్నాలపై చైనా సంతోషంగా ఉందని వెల్లడి

చర్చలు యుద్ధం కన్నా మంచివని వ్యాఖ్యలు



**హైదరాబాద్ పల్స్,డెస్క్**

ఇకపై ఇరాన్‌కు ఎలాంటి ఆయుధాలు పంపబోమని చైనా అంగీకరించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం కీలక ప్రకటన చేశారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో, వ్యూహాత్మకంగా కీలకమైన హర్మూజ్ జలసంధిని శాశ్వతంగా తెరిచి ఉంచేందుకు తాను చేస్తున్న ప్రయత్నాలకు చైనా మద్దతు

## నీటి భద్రత కోసం 'జలధార' యాక్షన్ ప్లాన్

**సీఎం చంద్రబాబు ఆదేశాలు**

ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు సమీక్ష

పోలవరం ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని సూచన

జూన్ చివరి నాటికి వెలిగొండ మొదటి దశ పనులు పూర్తి చేయాలని లక్ష్యం

నేరడి బ్యారేజ్, చింతలపూడి కెనాల్‌కు త్వరలో టెండర్లు

రాష్ట్రంలో పెరిగిన భూగర్భ జలాలు.. లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల పునరుద్ధరణకు చర్యలు



**హైదరాబాద్ పల్స్,అమరావతి**

రాష్ట్రంలో నీటి భద్రతకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని, పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యాక గోదావరి జలాలను ఎలా వినియోగించుకోవాలో స్పష్టమైన 'జలధార యాక్షన్ ప్లాన్' సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. కుడి, ఎడమ కాలువలకు అనుసంధానంగా ఉన్న రిజర్వాయర్లు, చెరువులను నింపేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. బుధవారం తన క్యాంపు కార్యాలయంలో జలవనరుల శాఖపై ఆయన సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. పోలవరం, వెలిగొండ,

## సీబీఎస్ఈ 10వ తరగతి ఫలితాలు విడుదల

**గతేడాది కంటే పెరిగిన ఉత్తీర్ణత**

సీబీఎస్ఈ 10వ తరగతి ఫలితాలు విడుదల

93.70 శాతంగా నమోదైన ఉత్తీర్ణత

గతేడాది కంటే స్వల్పంగా పెరిగిన పాస్ పర్సంటేజ్

95 శాతానికి పైగా మార్కులు సాధించిన 55 వేల మంది విద్యార్థులు

సుమారు 1.47 లక్షల మందికి కంపార్ట్‌మెంట్ అవకాశం





## సీఎం రేవంత్ రెడ్డికి ప్రజాస్వామ్యం అంటే డబ్బే

# ముందుండి ఉద్యమాన్ని నడిపిస్తారు

మొదటి పేజీ రువాయి

మొదలవుతుందని హెచ్చరించారు. పార్లమెంటులో ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల వాటా 24 శాతంగా ఉందని, డీలిమిటేషన్ తర్వాత ఇది అలాగే ఉండాలని అన్నారు.బీజేపీ పార్టీ తెలంగాణకు ఎప్పుడూ మంచి చేయదని విమర్శించారు. అసెంబ్లీ నియోజకవర్గాలు, పార్లమెంటు సీట్లను 50 శాతం పెంచుతామని కిషన్ రెడ్డి చెబుతున్నారని, కానీ డీలిమిటేషన్ బిల్లులో ఆ అంశమే లేదని అన్నారు. కిషన్ రెడ్డి చెప్పిన ప్రకారం అసెంబ్లీ స్థానాలు 119 నుంచి 179కి, 17 లోక్ సభ స్థానాలకు 26 పెరుగుతాయని చెప్పారని తెలిపారు. కానీ బిల్లులో ఈ పెరుగుదల లేదని అన్నారు.బీజేపీ ఎప్పుడూ తెలంగాణకు మిత్రుడు కాదని విమర్శించారు. 2014 ఏపీ పునర్విభజన బిల్లులోనే సీట్ల పెంపు హామీ ఉందని గుర్తు చేశారు. కానీ ఇప్పటి వరకు ఆ హామీని నెరవేర్చలేదని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు బీఆర్ఎస్ అనుకూలమేనని, కానీ డీలిమిటేషన్ బిల్లులో మాత్రం తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు.

## ఆపకపోతే

# ఉద్యమం ఉద్ధృతం

మొదటి పేజీ రువాయి

జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రత్యక్ష పోరాటానికి దిగారు. వికారాబాద్ ఆర్డీవో కార్యాలయం వద్ద వందలాది మంది రైతులతో కలిసి ఆమె భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, భూసేకరణ నోటిఫికేషన్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.తాతల కాలం నాటి సారవంతమైన భూములను నమ్ముకుని బతుకుతున్న అన్నదాతల పొట్ట కొట్టడం అన్యాయమని కవిత ఈ సందర్భంగా మండిపడ్డారు. రైతుల సమ్మతి లేకుండా ఏ ఒక్క ఎకరా భూమిని తీసుకోవడానికి వీల్లేదని, ప్రభుత్వం తన మొండివైఖరిని వీడకపోతే ఈ పోరాటాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. పారిశ్రామికీకరణ ముసుగులో భూసేకరణకు పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. కవిత పిలుపుతో ఈ ఆందోళనలో స్థానిక నాయకులు, తెలంగాణ జాగృతి కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో వికారాబాద్ పరిసరాల్లో ఉద్రిక్తత నెలకొంది. పరిస్థితిని గమనించిన పోలీసులు అక్కడ భారీగా మోహరించారు. కవిత రాకతో ఈ భూపోరాటం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది.

# కాంగ్రెస్ పార్టీ పట్టు కోల్పోయింది

మొదటి పేజీ రువాయి

రేవంత్ రెడ్డిపై కాంగ్రెస్ పార్టీ పట్టు కోల్పోయిందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా మారిందని ఎద్దేవా చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఎమ్మెల్యేలకు రేవంత్ రెడ్డి కనీసం అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వడంలేదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీని రేవంత్ రెడ్డి ఖతం చేస్తున్నాడని అన్నారు.కేసీఆర్ తన వయసును గౌరవించి 'అన్న' అని పిలుస్తారని తెలిపారు. కేసీఆర్‌కు ప్రజలంటే గౌరవం ఉందని, ఆయన రేవంత్ రెడ్డి లాంటి వ్యక్తి కాదని వ్యాఖ్యానించారు. తాను బీఆర్ఎస్ పార్టీలో చేరడంపై స్పందిస్తూ, ఆఖరి వరకు ప్రజల కోసమే పోరాడతానని స్పష్టం చేశారు. సాధారణంగా పార్టీ సూచనలను బట్టి ప్రభుత్వం నడుస్తుందని, కానీ రేవంత్ రెడ్డి పాలనలో ప్రభుత్వం సూచన మేరకు పార్టీ నడుస్తుందని విమర్శించారు.

# సీఎం రేవంత్ రెడ్డికి ప్రజాస్వామ్యం అంటే డబ్బే

మొదటి పేజీ రువాయి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15: తెలంగాణ రాష్ట్ర హక్కుల కోసం తన గొంతు వినిపిస్తున్నానని బీజేపీ రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్ తెలిపారు. తెలంగాణ కోసం సీఎం రేవంత్ రెడ్డి ఏమైనా చేశారా? అని ఆయన ప్రశ్నించారు. తుపాకీ పట్టుకొని ఆయన ఎవరి పక్కన నిలుచున్నారో అందరికీ తెలుసునన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ కేరళ నుంచి ఎందుకు పోటీ చేశారంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నిలదీశారు. ఉత్తరప్రదేశ్ నుంచి రాజ్యసభకు ఎన్నిక కావ్వడం తెలుగు వాడిగా తనకు గౌరవంగా ఉందన్నారు.తనపై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో బుధవారం న్యూఢిల్లీలో ఎంపీ కె. లక్ష్మణ్ స్పందించారు. నీతులు చెబుతున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. గ్రేటర్ హైదరాబాద్‌ను మూడు ముక్కలు చేశారని మండిపడ్డారు. జీహెచ్ఎంసీ పరిధిలో150 సీట్లను 300 సీట్లు చేశారని పేర్కొన్నారు. ఏ శాస్త్రీయ పద్ధతిలో గ్రేటర్ హైదరాబాద్‌ను విభజించారంటూ సీఎంను ఆయన సూటిగా ప్రశ్నించారు.డీలిమిటేషన్ బిల్లు వల్ల దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగకుండా ప్రస్తుతం ఉన్న సీట్ల నిష్పత్తికి అనుగుణంగా అవి పెరుగుతాయని ఎంపీ లక్ష్మణ్ తెలిపారు. ప్రధాని మోదీకి పెరుగుతున్న ఆదరణ చూసి జీర్ణించుకోలేక పోతున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు.

## ఇక పంపబోమని

# చైనా చెప్పింది

మొదటి పేజీ రువాయి

తెలిపిందని ఆయన పేర్కొన్నారు.ఈ విషయంపై తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్'లో ట్రంప్ ఒక పోస్ట్ చేశారు. "ఇకపై హర్మూజ్ ను మూసి ఉంచడం జరగదు. హర్మూజ్ జలసంధిని నేను శాశ్వతంగా తెరుస్తుండటం చైనాకు చాలా సంతోషాన్నిచ్చింది. అమెరికాతో పాటు ప్రపంచం కోసం నేను ఈ పని చేస్తున్నాను. వారు ఇరాన్‌కు ఆయుధాలు పంపబోమని అంగీకరించారు" అని ఆయన రాసుకొచ్చారు.ప్రపంచ ఇంధన సరఫరాలో హోర్మూజ్ జలసంధి చాలా కీలకమైనది. ఇటీవలి కాలంలో ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరిగాయి. మరోవైపు, చైనా ఇరాన్‌కు ఆయుధాలు సరఫరా చేస్తోందంటూ గతంలో వార్తలు వచ్చిన నేపథ్యంలో ట్రంప్ తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో తనకున్న సంబంధాల గురించి కూడా ట్రంప్ ప్రస్తావించారు. "నేను చైనా వెళితే అధ్యక్షుడు షీ జిన్ పింగ్ నన్ను గట్టిగా ఆలింగనం చేసుకుంటారు. మేమిద్దరం కలిసి తెలివిగా పనిచేస్తున్నాం. ఇది యుద్ధం కన్నా మంచిది కదా?" అని వ్యాఖ్యానించారు. అయితే, అవసరమైతే యుద్ధానికి కూడా అమెరికా సిద్ధమేనని హెచ్చరించారు.కాగా, అమెరికాతో ఇరాన్ చర్చలకు పాకిస్థాన్ మధ్యవర్తిత్వం నెరుపుతున్నప్పటికీ, ఇరాన్ ను చర్చల వరకు తీసుకురావడం వెనుక చైనా హస్తం ఉందని ఇప్పటికే పలు కథనాలు వచ్చాయి. తెరవెనుక చైనా మంత్రాంగం నడుపుతోందని భావిస్తున్నారు. ఈ క్రమంలో, ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి

# సీబీఎస్ఈ 10వ తరగతి ఫలితాలు విడుదల

మొదటి పేజీ రువాయి

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) 10వ తరగతి పరీక్షా ఫలితాలను బుధవారం విడుదల చేసింది. ఈ ఏడాది మొత్తం 93.70 శాతం ఉత్తీర్ణత నమోదైంది. గత ఏడాది (93.66 శాతం) ఉత్తీర్ణత శాతంతో పోలిస్తే ఇది స్వల్పంగా ఎక్కువ కావడం గమనార్హం.బుధవారం సాయంత్రం 4 గంటలకు విడుదల చేసిన ఈ ఫలితాలు బోర్డు అధికారిక వెబ్‌సైట్లతో పాటు డిజీలాకర్, ఉమంగ్ యాప్‌లలో అందుబాటులో ఉన్నాయని అధికారులు తెలిపారు. ఈ ఏడాది పరీక్షల కోసం మొత్తం 24,83,479 మంది విద్యార్థులు నమోదు చేసుకోగా, వారిలో 24,71,777 మంది హాజరయ్యారు. వీరిలో 23,16,008 మంది ఉత్తీర్ణత సాధించినట్లు బోర్డు వెల్లడించింది.అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిలో 55,368 మంది విద్యార్థులు (2.24 శాతం) 95 శాతానికి పైగా మార్కులు సాధించారు. అలాగే, 2,21,574 మంది విద్యార్థులు (8.96 శాతం) 90 శాతానికి పైగా మార్కులు పొందారు. ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులలో 91 మంది 95 శాతం పైగా, 452 మంది 90 శాతం పైగా మార్కులు సాధించి సత్తా చాటారు.మరోవైపు, 1,47,172 మంది విద్యార్థులు (5.95 శాతం) కంపార్ట్‌మెంట్ కేటగిరీలో ఉన్నారు. వీరికి సప్లిమెంటరీ పరీక్షల ద్వారా ఫలితాలను మెరుగుపరుచుకునే అవకాశం కల్పించారు. జపాన్ నుంచి ఘనా వరకు 27 దేశాల్లో విస్తరించి ఉన్న సీబీఎస్ఈ, సకాలంలో ఫలితాలు విడుదల చేయడం ద్వారా తమ పారదర్శక, సమర్థవంతమైన పరీక్షా విధానాన్ని మరోసారి చాటుకున్నామని బోర్డు పేర్కొంది.

# సీఎం రేవంత్ రెడ్డికి ప్రజాస్వామ్యం అంటే డబ్బే: బీజేపీ ఎంపీ

మొదటి పేజీ రువాయి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15: తెలంగాణ రాష్ట్ర హక్కుల కోసం తన గొంతు వినిపిస్తున్నానని బీజేపీ రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్ తెలిపారు. తెలంగాణ కోసం సీఎం రేవంత్ రెడ్డి ఏమైనా చేశారా? అని ఆయన ప్రశ్నించారు. తుపాకీ పట్టుకొని ఆయన ఎవరి పక్కన నిలుచున్నారో అందరికీ తెలుసునన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ కేరళ నుంచి ఎందుకు పోటీ చేశారంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నిలదీశారు. ఉత్తరప్రదేశ్ నుంచి రాజ్యసభకు ఎన్నిక కావ్వడం తెలుగు వాడిగా తనకు గౌరవంగా ఉందన్నారు.తనపై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో బుధవారం న్యూఢిల్లీలో ఎంపీ కె. లక్ష్మణ్ స్పందించారు. నీతులు చెబుతున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. గ్రేటర్ హైదరాబాద్‌ను మూడు ముక్కలు చేశారని మండిపడ్డారు. జీహెచ్ఎంసీ పరిధిలో150 సీట్లను 300 సీట్లు చేశారని పేర్కొన్నారు. ఏ శాస్త్రీయ పద్ధతిలో గ్రేటర్ హైదరాబాద్‌ను విభజించారంటూ సీఎంను ఆయన సూటిగా ప్రశ్నించారు.డీలిమిటేషన్ బిల్లు వల్ల దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగకుండా ప్రస్తుతం ఉన్న సీట్ల నిష్పత్తికి అనుగుణంగా అవి పెరుగుతాయని ఎంపీ లక్ష్మణ్ తెలిపారు. ప్రధాని మోదీకి పెరుగుతున్న ఆదరణ చూసి జీర్ణించుకోలేక పోతున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. అందుకే డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల బిల్లుల పట్ల రాజ్యాంగ విరుద్ధంగా ప్రకటనలు చేస్తున్నారంటూ ప్రతిపక్ష పార్టీల నేతలపై ఆయన విరుచుకు పడ్డారు.జీఎస్డీపీ ప్రకారం డీలిమిటేషన్ చేయాలన్నది కాంగ్రెస్ విధానమా? అనేది స్పష్టం చేయాలని ఆ పార్టీ నేతలను ఎంపీ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఓటు విలువ ధనిక, పేద అనే వ్యత్యాసం లేకుండా అందరికీ సమానంగా ఉంటుందని అభిప్రాయ పడ్డారు. జీడీపీలో మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలు ముందు వరుసలో ఉన్నాయని గుర్తు చేశారు.మహిళల అవకాశాలను దెబ్బ తీయడానికి కుట్ర పన్నుతున్నారంటూ విపక్షాలపై ఎంపీ లక్ష్మణ్ మండిపడ్డారు. మహిళల వాటా తగ్గించడానికి ప్రయత్నిస్తున్నారా?, ఎస్సీ, ఎస్టీ వాటా అడ్డుకోవడానికి కుట్రలు పన్నుతున్నారా? అంటూ విపక్షాలకు ఆయన ప్రశ్నలు సంధించారు. సీఎం రేవంత్ రెడ్డికి ప్రజాస్వామ్యం అంటే డబ్బే అని వ్యంగ్యంగా అన్నారు. ఢిల్లీకి ఆయన డబ్బుల మూటలు మోశారని ఆరోపించారు. నగదు కేంద్రంగా రాజకీయం చేస్తున్నారని బీజేపీ రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సత్యసాయి జిల్లాలో

# భారీ పేలుడు..

మొదటి పేజీ రువాయి

శ్రీ సత్యసాయి జిల్లాలో తీవ్ర విషాద ఘటన చోటుచేసుకుంది. కదిరి మండలంలో ఓ ఇంట్లో నిల్వ ఉంచిన డిటోనేటర్లు, గ్యాస్ సిలిండర్లు పేలడంతో ఐదుగురు మృతి చెందారు. ఈ ఘోర ప్రమాదంలో మరో 20 మంది గాయపడ్డారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర భయాందోళనలు సృష్టించింది.వివరాల్లోకి వెళితే, కదిరి మండలం కుమ్మరవాండ్లపల్లి గ్రామంలోని ఓ కూలీ ఇంట్లో మంగళవారం ఈ దుర్ఘటన జరిగింది. ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన నాలుగు డిటోనేటర్లు మొదట పేలాయి. ఈ పేలుడు ధాటికి మంటలు చెలరేగి, అక్కడే ఉన్న గ్యాస్ సిలిండర్లకు అంటుకున్నాయి. దీంతో భారీ శబ్దంతో పేలుడు సంభవించి, ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది. ఈ ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు.ప్రమాద సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను హుటాహుటిన కదిరి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో 12 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు. ఈ దుర్ఘటనపై మంత్రి సత్యకుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, అక్రమంగా డిటోనేటర్లు ఎందుకు నిల్వ ఉంచారనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

# నా కారునే తనిఖీ చేస్తారా?

మొదటి పేజీ రువాయి

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, కేంద్ర బలగాలపై తీవ్ర ఆరోపణలు చేశారు. బుధవారం కోల్‌కతా విమానాశ్రయానికి వెళుతుండగా, తన కారును తనిఖీ చేసేందుకు కేంద్ర బలగాలు ప్రయత్నించాయని ఆమె ఆరోపించారు. ఈ ఘటన రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది.ఉత్తర దినాజ్‌పూర్ జిల్లాలోని ఇస్లాంపూర్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో మమత ఈ విషయంపై మాట్లాడారు. "ఈరోజు దం దం విమానాశ్రయంలో నా కారును తనిఖీ చేయడానికి కేంద్ర బలగాలు వచ్చాయి. నేను తనిఖీ చేసుకోమని చెప్పాను. కానీ వారు భయంతో పారిపోయారు. నా కారును తనిఖీ చేస్తే నాకు సంతోషమే. నేను దొంగను కాదు, దోపిడీదారును కాదు. ప్రభుత్వం నుంచి ఒక్క పైసా కూడా జీతంగా తీసుకోను" అని ఆమె అన్నారు.అంతేకాకుండా, "టీఎంసీ నేతల కార్లనే ఎందుకు తనిఖీ చేస్తున్నారు? ప్రధాని, హోంమంత్రి, బీజేపీ నేతల వాహనాలను ఎందుకు తనిఖీ చేయరు? ఈ ఎన్నికలు ఎందుకు ఇలా జరుగుతున్నాయి?" అని ఆమె ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించారు.తృణమూల్ కాంగ్రెస్ నేతలు, వారి కుటుంబ సభ్యుల వాహనాలను తనిఖీ చేయాలని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసిందని టీఎంసీ ఆరోపిస్తున్న నేపథ్యంలో ఈ ఘటన జరగడం గమనార్హం. పార్టీ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ, ఆయన భార్య వాహనాలను కూడా తనిఖీ చేయాలని ఆదేశాల్లో ఉన్నట్లు టీఎంసీ మంగళవారం ఆరోపించింది.ఈ సందర్భంగా మమత మరిన్ని సంచలన ఆరోపణలు చేశారు. "కేంద్ర మంత్రులు డబ్బులు తీసుకొస్తున్నారు. కేంద్ర బలగాల వాహనాల్లో ఏం వస్తుందో నాకు తెలుసు" అని ఆమె వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో కేంద్ర ఆర్థిక మంత్రి కార్డులు పంచుతూ ఆర్థిక హామీలు ఇస్తున్నారని, ఇది ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించడమేనని ఆమె విమర్శించారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని కోరారు.

## ప్రతి పనికి టైమ్‌లైన్

# నిర్ణయించి పని చేయాల్సిందే: మంత్రి తుమ్మల

మొదటి పేజీ రువాయి

హైదరాబాద్: తెలంగాణలో వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ల అభివృద్ధి, పారదర్శకతపై కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోంది. ఈ మేరకు మార్కెటింగ్, మార్క్‌ఫెడ్ అధికారులతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. మార్కెట్ యార్డ్‌ల అభివృద్ధి పనుల పురోగతి, రైతులకు అందుతున్న సౌకర్యాలపై ఆయన అధికారులతో చర్చించారు. గత రెండు సంవత్సరాల్లో మొత్తం రూ.568.50 కోట్ల వ్యయంతో 630 అభివృద్ధి పనులు మంజూరు చేసినట్లు మంత్రికి అధికారులు వెల్లడించారు. ఇందులో రూ.128 కోట్లతో 113 పనులు పూర్తయ్యాయని నివేదిక సమర్పించారు. మిగిలిన పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.ప్రతి పనికి టైమ్‌లైన్ నిర్ణయించి వేగంగా ముందుకు తీసుకెళ్లాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. మార్కెట్ యార్డుల్లో 'జీరో బిజినెస్' అంశంపై మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యాపారం చేయకుండా లైసెన్సులు కొనసాగిస్తున్న ట్రేడర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, వారి లైసెన్సులను రద్దు చేయాలని ఆదేశించారు. అలాంటి వారికి సహకరించే అధికారులపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. అభివృద్ధి పనుల పర్యవేక్షణ కోసం ప్రత్యేక డ్యాష్‌బోర్డ్ ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, పంట ఉత్పత్తుల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు తుమ్మల. గడ్డిఅన్నారం మార్కెట్‌లో 'స్మార్ట్ మార్కెట్ యార్డ్' అమలు చేయాలని, డిజిటలైజేషన్ ద్వారా జీరో బిజినెస్ సమస్యను తగ్గించాలని నిర్ణయించారు. కోహెడ మార్కెట్ అభివృద్ధి పనులకు త్వరలో టెండర్లు పిలవనున్నట్లు ఆయన తెలిపారు.విద్యుత్ ఖర్చు తగ్గింపుపైనా మంత్రి దృష్టి సారించారు. మార్కెట్ యార్డుల్లో సోలార్ రూఫ్‌టాప్ ప్రాజెక్టులను వేగవంతం చేసి, జులై చివరి నాటికి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించాలని అన్నారు. వ్యవసాయ కొనుగోళ్ల విషయానికి వస్తే.. ఖరీఫ్ సీజన్‌లో పత్తి కొనుగోళ్లు పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. ప్రస్తుతం మార్కెట్లకు మిర్చి అధికంగా వస్తోందని పేర్కొన్నారు. మరోవైపు ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. టార్పాలిన్లు, తేమ కొలమానాలు, డ్రైయర్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. మొక్కజొన్న కొనుగోళ్లలోనూ రైతులకు పూర్తి రక్షణ కల్పిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. అలాగే రైతుల ఖాతాలకు నేరుగా చెల్లింపులు చేస్తామని స్పష్టం చేశారు. మొత్తం మీద మార్కెట్ యార్డ్‌లను ఆధునీకరించి, రైతులకు అనుకూలంగా మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తుమ్మల వెల్లడించారు.


# రాష్ట్ర స్థాయిలో మెరిసిన హాసిని కి గ్రామంలో ఘన సత్కారం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 15, మహబూబాబాద్ ప్రతినిధి :**
విద్యలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన హాసినిని గ్రామస్థులు, యువ దళపతి భూపాల్ నాయక్ టీం ఘనంగా సత్కరించారు. ఉప్పరగూడెం గ్రామానికి చెందిన అకోజూ శ్రీను, అనిత దంపతుల కుమార్తె హాసిని ఖమ్మం ఎస్సార్ కాలేజీలో ఇంటర్మీడియట్ చదువుతోంది. ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో రాష్ట్ర ప్రథమ స్థానం సాధించిన ఆమె, సెకండ్ ఇయర్‌లో 991 మార్కులు సాధించి రాష్ట్రంలో మూడో స్థానం దక్కించుకుంది. ఈ విజయాన్ని పురస్కరించుకుని బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయం లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సిరోల్ మండల కోఆర్డినేటర్ డీఎస్ రామ్మూర్తి నాయక్ అధ్యక్షతన, సర్పంచ్ మలికంటి సురేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యువ దళపతి టీం హాసినికి పుష్పగుచ్ఛం అందించి, శాలువా కప్పి అభినందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ హాసిని సాధించిన ఫలితాలు గ్రామానికి గర్వకారణమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులు కూడా కృషి, పట్టుదలతో ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని ఆమె నిరూపించిందన్నారు. ఇతర విద్యార్థులు ఆమెను ఆదర్శంగా తీసుకుని చదువులో ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో డోర్నకల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ విష్ణు నాయక్, మరిపెడ ఎడెల్లి వెంకన్న, డోర్నకల్ ఇన్‌చార్జ్ శంకర్ నాయక్, నరసింహులపేట గణేష్, చిన్నగూడూరు శంకర్ నాయక్, ఉప సర్పంచ్, పంచాయతీ సెక్రటరీ, వార్డ్ సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.


## వేతన ఒప్పందం జాప్యంపై తెలంగాణ

# రాష్ట్ర కార్మిక శాఖ కమిషనర్ కు వినతి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 15, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
14వ వేతన ఒప్పందంలో జరుగుతున్న జాప్యం పశ్రమలోని ఆందోళనకర పరిస్థితులను యాజమాన్యం వారి నిర్లక్ష్య ధోరణిని వివరిస్తూ తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ స్పెషల్ కమిషనర్ శ్రీమతి పమేలా సత్పతి ఐఏఎస్ హైదరాబాద్ కి వినతిపత్రం అందజేసి, వారు జోక్యం చేసుకొని కార్మికులకు ఆమోద్యయోగ్యమైన వేతన ఒప్పందాన్ని పూర్తి చేయాలని కోరిన ఐ ఎన్ టి యు సి మిత్ర పక్షాలు ఈ సందర్భంగా ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి మాట్లాడుతూ 13వ వేతన ఒప్పందంలోని సమస్యలను గాలికొదిలేసి, ఇప్పుడు 14వ వేతన ఒప్పంద వేళ టిఎన్టియుసి నాయకత్వం మళ్ళీ అబద్ధపు ప్రచారాలతో మన ముందుకు వస్తోంది ఎన్నికల్లో గెలవడానికి 22 వేలు సాధిస్తామని ప్రగల్భాలు పలికి, తీరా సమయం వచ్చేసరికి కేవలం 9 వేలు అని చెప్పడం వారి చేతగానితనానికి నిదర్శనం. ఇప్పుడు యాజమాన్యం ఒప్పుకోవడం లేదని, నష్టాల్లో ఉందని కుంటిసాకులు చెబుతూ కార్మికుల తప్పుదోవ పట్టిస్తున్నారు. ఇంత జరుగుతున్నా యాజమాన్యం కళ్ళు మూసుకుని కూర్చోవడమే కాకుండా, వీరికి వత్తాసు పలుకుతూ 18 నెలల క్రితం టి ఎన్ టి యు సి నీ గెలిపించటానికి దొంగ జాబ్ నోటిఫికేషన్ ఇచ్చి ఇప్పటికీ పూర్తి చేయకుండా బదిలీ కాంట్రాక్ట్ కార్మికులను నట్టేట ముంచుతోంది. మన కాంట్రాక్ట్ సోదరులు ఇప్పటికే సమ్మె నోటీసులు ఇచ్చి యుద్ధానికి సిద్ధమయ్యారు. ఈ అరాచకాలను ఇక భరించేది లేదు! ఈ రోజే రాష్ట్ర కార్మిక శాఖ కమిషనర్' ని కలిసి, యాజమాన్యం రికగ్నైజ్డ్ యూనియన్ నాయకుల కుమ్మక్కు రాజకీయాలను బట్టబయలు చేస్తూ ఫిర్యాదు చేశాం. వారిని గట్టిగా మందలించి, కార్మికులందరికీ తక్షణమే న్యాయం చేయాలని వారికి సమగ్రహంగా వివరించడం జరిగింది. అన్నారు దీని గురించి స్పందించిన వారు త్వరలోనే యాజమాన్యంతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా కార్మికులందరికీ తెలియజేయునది ఏమనగా న్యాయం జరిగే వరకు ఐ ఎన్ టి యు సి పోరాటం ఆగదుఅని మోసపూరిత నాయకులను తరిమి కొట్టి మన హక్కులను సాధించుకునేందుకు కార్మికులు ఏకం కావాలన్నారు.

## ఢీ పట్టా భూముల్లో అక్రమ నిర్మాణాలు - ప్రభుత్వ ఆదాయానికి భారీ నష్టం



**రామేశ్వరంపేటలో హాస్టళ్ల పేరిట కమర్షియల్ దందా**
**అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం**
**నోటీసులు ఇచ్చినా ఆగని నిర్మాణాలు - అవినీతి ఆరోపణలు**
**పేదల భూములు ఇతరుల చేతుల్లోకి - అసలు లబ్ధిదారులకు నష్టం**
**విచారణ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్**




**గండేపల్లి, ఏప్రిల్ 15: హైదరాబాద్ పల్స్ న్యూస్:**
ప్రభుత్వ ఢీ పట్టా భూముల్లో ప్రభుత్వానికి రావాల్సిన లక్షల రూపాయల ఆదాయానికి గండి కొట్టి అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నపటికి అధికారులు మాత్రం నిమ్మకునీరెత్తునట్టుగా వ్యవహారిస్తున్నారు. వివరాలు లోకి వెళ్తే కాకినాడ జిల్లా గండేపల్లి మండలం రామేశ్వరంపేట గ్రామంలోని పంచాయతీ అనుమతులు లేకుండా ఢీ పట్టా భూముల్లో దుర్వినియోగం పెద్ద ఎత్తున జరుగుతుంది. పేదల కోసం కేటాయించిన ఈ భూములను నిబంధనలకు విరుద్ధంగా వినియోగిస్తూ కొంతమంది వ్యక్తులు కమర్షియల్ వ్యాపారాలకు ఉపయోగిస్తున్నట్లు గ్రామస్తులు వెల్లడిస్తున్నారు. సాధారణంగా వ్యవసాయం లేదా నివాస అవసరాల కోసం మాత్రమే ఉపయోగించాల్సిన డీ పట్టా భూములపై, ఇక్కడ రెండు, మూడు అంతస్తుల భవనాలు నిర్మించి వాటిని బాయ్స్, గార్ల్స్ హాస్టళ్లుగా మార్చి అద్దెలు వసూల్ చేస్తున్నారు. దీని పై జగ్గంపేట బహుజన సమాజ పార్టీ ఇంచార్జి జుత్తుక నాగేశ్వరావు మాట్లాడుతూ ఈ నిర్మాణాలు ఎలాంటి అనుమతులు లేకుండా జరుగుతున్నాయని, గ్రామ పంచాయతీ రెవెన్యూ అధికారుల పర్యవేక్షణ లోపమే దీనికి కారణమని ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా, విద్యార్థుల భద్రత, హాస్టల్ సౌకర్యాలపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి, డీ పట్టా భూములను ఇతరులకు అక్రమంగా అమ్మకాలు చేయడం, సర్వే నంబర్లు మార్పులు చేసి, దొంగ రిజిస్ట్రేషన్లు జరపడం వంటి చర్యలు కూడా జరుగుతున్నాయని ఆరోపిస్తున్నారు. దీనిపై పలు మార్లు న్యూస్ లో వచ్చినప్పుడు అధికారులు అక్రమ నిర్మాణం చేస్తున్న వారికి నోటిస్ లు ఇచ్చినప్పటికి యదావిధిగా నిర్మాణాలు కొనసాగుతూనే ఉన్నాయి,దీని పై పూర్తి స్థాయిలో ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో పెద్ద మొత్తం లో ముడుపులు అంది ఉండవచ్చని పలువురు ఆరోపిస్తున్నట్టు నాగేశ్వరావు తెలిపారు. గ్రామంలోని పేదలకు జీవనోపాధి కోసం ప్రభుత్వం ఇచ్చిన భూములును, దూర ప్రాంత వాసులు వచ్చి ఇక్కడ భూములు తక్కువ ధరలుకు కొనుగోలుచేసి ఎటువంటి అనుమతులు లేకుండా వాళ్ళకి ఇస్తాను సారంగా హాస్టల్స్ నిర్మించి అధిక మొత్తంలో సంపాదిస్తున్నారని, దీని ద్వారా అసలు లబ్ధిదారులు నష్టపోతారని ఆయన అన్నారు. రామేశ్వరంపేటలో ఎటువంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి అంటే, నాయకులు అధికారుల, ప్రోత్సాహం బలంగా ఉందని, అదే ఒకపేద వారు ఇంటిపన్ను బకాయి ఉంటే ఇదే విదంగా అధికారులు చూసి చూడనట్టు వదిలేస్తారా అని ప్రజలు ఆరోపిస్తున్నారు,దీని పై సంబంధిత అధికారులు వివరణ కోరగా నిర్మాణ యజమానులుకు మరల నోటిస్ లు ఇస్తామని, అప్పటికి నిర్మాణాలు కొనసాగిస్తే కోర్టును ఆశ్రమిస్తామని వారు తెలిపారు. అనుమతులు లేకుండా నిర్మించిన భవనాలపై విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, లేని పక్షంలో కలెక్టర్ కి ఫిర్యాదు చేసి,వారి పై చర్యలుతీసుకొనే వరుకు పోరాటం చేయడం జరుగుతుందని నాగేశ్వరావు తెలిపారు.

# మాదిగ భవన నిర్మాణానికి భూమి పూజ..

**ముఖ్యఅతిథులుగా హాజరైన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 15, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదగిరిగుట్టలో మాదిగ భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ, ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తం భూమి పూజ చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని యాదగిరిగుట్టలో ప్రభుత్వం కేటాయించిన స్థలంలో మాదిగ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మాదిగలకు యాదగిరిగుట్టలో ఒక భవనం ఉండాలనే ఆలోచన చేసి భూమి కేటాయింపుకు విశేష కృషి చేసిన మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు కి ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ ధన్యవాదాలు తెలిపారు. అలాగే మాదిగ భవన నిర్మాణానికి స్థలం కేటాయించడంలోనూ, భవన నిర్మాణానికి నిధుల మంజూరుకు నిరంతరం కృషి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కి వంగపల్లి శ్రీనివాస్ మాదిగ మాదిగల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బూడిద సురేందర్, మాజీ సర్పంచ్ మోత్కురి ఐలయ్య, పూలేపాక బిక్షపతి, మీసాల ఉప్పలయ్య, మాజీ ఎంపీపీ అశోక్, మరియు మాదిగ కులపెద్దలు నియోజకవర్గం మాదిగ నాయకులు పాల్గొన్నారు




## ఎనిమిదవ పోషణ పక్షం పోషకాహారం అవగాహన కార్యక్రమం

### ముఖ్య అతిథిగా సిడిపిఓ రేవతి




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 15, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
ఎనిమిదవ పోషణ పక్షం సందర్భంగా తాళ్లగుమ్మూరు రైతు వేదిక జరిగిన కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా బూర్గంపహాడ్ సిడిపిఓ రేవతి, విచ్చేసి పోషణ పక్షం గురించి పోషకాహారం గురించి, ఆహారం యొక్క విలువల గురించి, మానసిక ఎదుగుదల, వెయ్యి రోజుల సంరక్షణలో పిల్లవాడి యొక్క ఎదుగుదల గురించి తెలియజేయడం జరిగింది. అలాగే మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లల్లో ప్రీస్కూల్ గురించి కూడా విద్య ఆధారాలు గురించి తెలిపారు. గర్భిణీ స్త్రీలకు సంరక్షణ గురించి ఏ ఏ ఆహారం తీసుకోవాలో అన్ని విషయాలు తెలపడం, కిషోర్ బాలికల గురించి కూడా తెలపడం జరిగింది. బాలింత ఆడపిల్లల సంరక్షణ గురించి అని మిషన్ శక్తి అనే కిట్లు ఇచ్చారు. తాళ్ల గుమ్మూరు గ్రామపంచాయతీ సర్పంచ్ కృష్ణవేణి, సారపాక సెక్టర్ సూపర్వైజర్ సక్కుబాయి ,మిషన్ శక్తి టీం,సఖి టీం, ఐ టి సి ప్రదమ్, ఐటిసి ఐజిడి టీం, అంగన్వాడీ టీచర్స్ అరుణశ్రీ ,అనసూయ వెంకటరమణ, హేమలత, బాలమ్మ టీచర్స్ అందరూ తదితరులు పాల్గొన్నారు.

## రహదారుల భద్రత మన అందరి బాధ్యత టూ టౌన్ సిఐ ప్రతాప్




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 16, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న అరైవ్ -- అలైవ్ కార్యక్రమం కింద బుధవారం టూ టౌన్ పరిధిలోని పలు పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. రహదారుల భద్రత మన అందరి బాధ్యత అనే నినాదంతో జరిగిన ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని నినాదాల ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఈ సందర్భంగా టూ టౌన్ సీఐ డి ప్రతాప్ మాట్లాడుతూ, చిన్న వయస్సులోనే ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందితే భవిష్యత్తులో బాధ్యతాయుత పౌరులుగా ఎదుగుతారని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ వినియోగించాలనే విషయాన్ని విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు గుర్తుచేయాలని సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, జీబ్రా క్రాసింగ్ వినియోగం, రహదారి నియమాలను గౌరవించడం వంటి అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల అనేక కుటుంబాలు నష్టపోతున్నాయని, వాటిని తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఎమ్మార్పీఎస్ జిల్లా సెక్రటరీ అరుగోళ్ళు పండును పరామర్శించిన సూర్యచంద్ర

**త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన పాఠంశెట్టి సూర్యచంద్ర**



**గండేపల్లి, ఏప్రిల్ 15, హైదరాబాద్ పల్స్ న్యూస్:**
జగ్గంపేట నియోజకవర్గ పరిధిలోని గండేపల్లి మండలం తాళ్లూరు గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ జిల్లా సెక్రటరీ అరుగోళ్ళు పండు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. రాజమండ్రి నుండి తాళ్లూరుకు బైక్‌పై వస్తుండగా, వెనుక నుండి వేగంగా వచ్చిన కారు ఢీకొనడంతో ఆయన తలకు గాయాలయ్యాయి. ప్రస్తుతం ఆయన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న జగ్గంపేట నియోజకవర్గం ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి పాఠంశెట్టి సూర్యచంద్ర తాళ్లూరులోని అరుగోళ్ళు పండు నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలేరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో సామూహిక శ్రీమంతాలు




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 15, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆలేరు కార్యాలయంలో పోషణ పక్వాడ 9 నుండి 23 కార్యక్రమంలో భాగంగా సామూహిక శ్రీమంతాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా ఆలేరు మున్సిపలి చైర్మన్ బిజని బాలమణి మాట్లాడుతూ బిడ్డ ఎదుగుదలకు పోషకాహారం ప్రముఖ పాత్ర వహిస్తుందని,బిడ్డ యొక్క మెదడు అభివృద్ధి మొదటి 1000 రోజులలో జరుగుతుందని ఆ రోజులు చిన్న పిల్లలకూ బంగారు రోజులని, గర్భవతి కాలంలో గర్భిణీ తీసుకోవలసిన ఆహారం, జాగ్రత్తలు తెలియచేశారు. ప్రతీ గర్భిణి హాస్పిటల్ లో నార్మల్ డెలివరీ అయ్యేలా చూసుకోవాలని, డెలివరీ తర్వాత ముర్రుపాలు పట్టించాలని, ఆరు నెలల వరకు తల్లి పాలు పట్టించాలి అని, ఆరు నెలల నిండిన వెంటనే అనుబంధ పోషకాహారం అందించాలి, రెండు సంవత్సరాల వరకు తల్లి పాలు కొనసాగించడం వలన రొమ్ము క్యాన్సర్ రాకుండా నిరోధిస్తుందనీ, బిడ్డకి బిడ్డకి ఎడం ఉంటుందని తెలియచేస్తూ, అంగన్వాడి లో అందిస్తున్న పోషకాహారం ఉపయోగించు కోవాలని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో 2వార్డు కౌన్సిలర్ మరియమ్మ, ఆలేరు ఎంపీ.డి.ఓ.సత్య ఆంజనేయ ప్రసాద్, ఎంఆర్ఓ ఆంజనేయులు, ఏపీఎం సత్యనారాయణ, సిడిపిఓ స్వరాజ్యం, సూపర్వైజర్ ఆండాలు జ్యోతి అంగన్వాడి టీచర్స్, అంగన్వాడి పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## సామ రాజేందర్ రెడ్డి ని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన హీరేకర్ శ్రీను



కాంగ్రెస్ పార్టీ నాయకులు హీరేకర్ శ్రీను ఆధ్వర్యంలో ప్రముఖ న్యాయవాది సామ రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి యాదాద్రి భువనగిరి జిల్లా ప్రముఖ న్యాయవాది సామ రాజేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా వారికి హీరేకర్ శ్రీను శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ఎండి కరీం, నరసింహ, సిలివేరు శ్రీనివాస్, సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్‌యు, పివైఎల్ ఆధ్వర్యంలో అంబేద్కర్, కామ్రేడ్ జార్జిరెడ్డిలకు నివాళి





**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 15, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** ప్రపంచ మేధావి ఆర్థికవేత్త స్త్రీవాది భారతదేశ నవనిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వజయంతి సందర్భంగా అదే విధంగా పిడిఎస్‌యు వ్యవస్థాపకుడు ఉస్మానియా యూనివర్సిటీ అరుణతార కామ్రేడ్ జార్జిరెడ్డి 54వ వర్ధంతి సందర్భంగా యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామంలో మంగళవారం రోజు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, కామ్రేడ్ జార్జి రెడ్డి చిత్రపటానికి పిడిఎస్‌యు, పివైఎల్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ మాట్లాడుతూ.. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి హక్కుల సాధనకు అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని, అదేవిధంగా లౌకిక రాజ్య స్థాపనే లక్ష్యంగా బడుగు బలహీన వర్గాల ప్రజలకు రాజ్యాగబద్ధంగా హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్ కే దక్కిందన్నారు."జీనా హైతో మర్నా సీఖో – కదం కదం పర్ లాడ్ నా సీఖో" జీవించాలంటే మరణం గురించి నేర్చుకో, అడుగడున పోరాటం గురించి నేర్చుకో,అనే నినాదంతో ఉస్మానియా కేంద్రంగా వేలాది మంది విద్యార్థులను చైతన్య పరిచిన ఉస్మానియా నిప్పు కణం కామ్రేడ్ జార్జిరెడ్డి మృతి తీరనిలోటు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు బేజాడి వినోద, నాయకులు మహంకాళి నరసింహ, పారెల్లి రవితేజ, చిన్నారి విద్యార్థులు పాండు, మనితేజ్, స్ఫూర్తి, భాను , సన్నీ, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

### కొండపైన వర్తక సంఘాన్ని రద్దు

# చేయలని ఈవోకి బిజెపి నాయకుల వినతి

**దేవస్థానం ఉద్యోగులకు రిటైర్మెంట్ ఉంది కానీ వర్తక సంఘానికి లేదా?**
**యాదగిరిగుట్ట పట్టణ బీజేపీ అధ్యక్షులు కర్రె ప్రవీణ్**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 15, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదగిరిగుట్ట పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో కొండపైన వర్తక సంఘం విషయమై ఈవోకి వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట బీజేపీ పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ మాట్లాడుతూ... కొండపైన 30, 40 ఏండ్ల నుండి కేవలం ఒక వర్గం చేతిలో మాత్రమే వ్యాపార సముదాయాలు ఉన్నాయి. వీటిని టెండర్ వేయకుండా రాజకీయ బలంతో డబ్బు బలంతో అడ్డుకుని అతి తక్కువ కిరాయితో వర్తక సంఘం వారు షాపులు నడుపుతున్నారు. ఈ దేవస్థానం హిందువుల అందరిది మీ అయ్య జాగీరు కాదు కొండపైకి వచ్చేటటువంటి భక్తులను దోపిడీ చేసే విధంగా వ్యవహారం ఉంది కొండపైన దేవస్థానం ఉద్యోగులకు రిటైర్మెంట్ ఉంది కానీ వర్తక సంఘానికి లేదు తాతలు తండ్రులు కొడుకులు అన్నట్టు ఈరోజు వర్తక సంఘం వారు షాపు నిర్వహిస్తున్నారు. అలాగే కొండపైన ఏ టెండర్ ఉన్నా కూడా వీరు బయట వ్యక్తులను రాకుండా గుత్తాధిపత్యం మార్కెట్ ను సృష్టించి భయభ్రాంతులకు గురి చేసే విధంగా ఈరోజు వీళ్లు వ్యవహరిస్తా ఉన్నారు. కొత్తగా వచ్చేటువంటి వాళ్ళను బెదిరిస్తూ రెన్యువల్ కాకుండా చేస్తూ ఏ ప్రభుత్వం వచ్చినా ఆ ప్రభుత్వంకు మద్దతుగా ఉండి వాటికి లంచాలు ఎరగా వేస్తూ వీటిని రెన్యువల్ చేసుకుంటూ వస్తున్నారు. కొబ్బరి కాయ 100 రు, వాటర్ బాటిల్ 40 రు అమ్ముతూ భక్తులను దోచుకుంటున్నారు పట్టణం, మండలంలో కొన్ని వందల మంది నిరుద్యోగ యువకులు 10000 జీతానికి పట్నం పోయి పని చేయాల్సిన పరిస్థితి ఇక్కడ ఉంది వీళ్లు మాత్రం సబ్ లీజ్ ల పేరుతో నెలకు 50000 తీసుకొని వీళ్ళు పబ్బం గడుపుతున్నారు. ఈ యొక్క వర్తక సంఘంలో నిజమైన పేదలు ఎవరన్నా ఉంటే వారికి మినహాయింపు ఇస్తాం కానీ తక్షణ యొక్క సంఘాన్ని రద్దుచేసి వేల నిర్వహించడం ద్వారా దేవస్థానానికి కొన్ని కోట్లలో ఆదాయం వస్తుంది అని ఈ సందర్భంగా మేము తెలియజేస్తూ ఈ యొక్క వర్తక సంఘ రద్దు చేయని పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో భారీ ఉద్యమాలు చేస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాదురి ఆచ్చయ్య, పట్టణ మాజీ అధ్యక్షులు గుంటుపల్లి సత్యం, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆకుల చంద్రమౌళి, పట్టణ కార్యదర్శిలు దొమ్మాట ప్రభాకర్, ఆవుల సత్యం, ఆలేటి కర్ణ సురేష్ సీనియర్ నాయకులు లింకలపల్లి శ్రీనివాస్, మిర్యాల కృష్ణ, బోడ బుచ్చిబాబు, బండ కింది సాయి , సుధగని ప్రశాంత్, విజయ్, శ్రీనాథ్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

### నారాయణఖేడ్ ఆసుపత్రిలో అభివృద్ధి

# సొసైటీ సమావేశం...వైద్య సేవలపై ఎమ్మెల్యే సమీక్ష


**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 15, నారాయణఖేడ్ :** నారాయణఖేడ్ పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో బుధవారం నిర్వహించిన ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ సమావేశంలో నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ షెట్కార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, మౌలిక సదుపాయాలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలపై అధికారులతో సమగ్ర సమీక్ష నిర్వహించారు. ప్రజలకు మెరుగైన ఉచిత వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొంటూ, ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. మందుల సరఫరా సమృద్ధిగా ఉండేలా చూసుకోవడం, పారిశుధ్యాన్ని మెరుగుపరచడం, అవసరమైన ఆధునిక వైద్య పరికరాలను అందుబాటులో ఉంచడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ప్రభుత్వ ఆసుపత్రులపై పేద ప్రజలకు ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకోవడం వైద్యుల బాధ్యత అని పేర్కొంటూ, డాక్టర్లు మరియు సిబ్బంది సమయపాలన పాటిస్తూ నిబద్ధతతో పనిచేయాలని స్పష్టం చేశారు. ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ నిధులను నిబంధనల ప్రకారం వినియోగించి అత్యవసర సేవలను మెరుగుపరచాలని తెలిపారు. అలాగే మహిళల్లో గర్భాశయ క్యాన్సర్ నివారణలో హెచ్‌పీవీ వ్యాక్సిన్ కీలకమని వివరిస్తూ, 9 నుండి 14 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలకు ఈ టీకా అందించడం ద్వారా భవిష్యత్తులో క్యాన్సర్ ముప్పును తగ్గించవచ్చని చెప్పారు. ఈ టీకాపై ప్రజల్లో అవగాహన పెంచి అర్హులైన ప్రతి బాలికకు అందేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ రమేష్, వైద్యులు, కమిటీ సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.




# బోరంచ జాతరపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం





**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 15, నారాయణఖేడ్ :** నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మానూర్ మండల పరిధిలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన బోరంచ గ్రామంలో వెలసిన శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి 7 వారాల జాతరను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ నెల 23 నుండి జూన్ 4 వరకు జరుగనున్న ఈ జాతర ఏర్పాట్లపై ఆలయ ప్రాంగణంలో ఆలయ అధికారులు, కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముందుగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు.అనంతరం మాట్లాడుతూ జాతరకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు సమగ్రంగా చేపట్టాలని సూచించారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని భక్తులకు త్రాగునీటి కొరత లేకుండా చూడాలని, చలువ పందళ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలని, ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలిపితే కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. జాతర రోజుల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని పారిశుధ్య సిబ్బందికి సూచించారు. ఆలయ క్యూ లైన్లలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వాలంటీర్లు, పోలీసు యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. ఎండలు ఎక్కువగా ఉండటంతో భక్తులు జాగ్రత్తలు పాటించాలని, అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉండేలా వైద్య బృందాలను సిద్ధంగా ఉంచాలని పేర్కొన్నారు. భక్తుల రవాణా సౌకర్యం కోసం జాతర కాలంలో అదనపు ఆర్టీసీ బస్సులు నడపాలని అధికారులకు సూచించారు. తెలంగాణతో పాటు పొరుగు రాష్ట్రాల నుండి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో వస్తారని, వారికి అన్ని సౌకర్యాలు కల్పించడం మన బాధ్యత అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆలయ కార్యనిర్వహణాధికారి శివ రుద్రప్ప , ఆలయ కమిటీ చైర్మన్ మల్లయ్య, గ్రామ సర్పంచ్ పంచగామ బీరప్ప, ఉపసర్పంచ్ మొల్ల కరిమ్, మండల తహసీల్దార్ విష్ణు సాగర్,మండల ఎంపీడీవో చంద్రశేఖర్,ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు,వైద్య మరియు నర్సింగ్ అధికారులు, పంచాయతీరాజ్ శాఖ సిబ్బంది, రమేష్ చౌహన్, బ్రహ్మానంద రెడ్డి, సంజీవ్, నరసింహ రెడ్డి తదితర ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.



## ఏడేళ్ల తర్వాత... మళ్లీ వస్తున్న 'మడోన్నా'

పాప్ సంగీత ప్రపంచానికి రాణిగా పేరుగాంచిన మడోన్నా.. ఏడేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ సంగీత ప్రియులను పలకరించేందుకు సిద్ధమయ్యారు. 67 ఏళ్ల ఈ సింగర్, తన 15వ స్టూడియో ఆల్బమ్‌కు సంబంధించిన వివరాలను మరో రెండు రోజుల్లో ప్రకటించనున్నారు. 2019లో వచ్చిన 'మేడమ్ ఎక్స్' తర్వాత మడోన్నా నుంచి వస్తున్న ఆల్బమ్ ఇదే కావడంతో అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.ఈ ఆల్బమ్‌ను మడోన్నా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారని సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. గత కొన్నేళ్లుగా ఆమె ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నారు. 2023లో సెప్సిస్‌తో ప్రాణాపాయం నుంచి బయటపడగా, ఆ తర్వాత ఏడాది తన సోదరుడు క్రిస్టోఫర్‌ను కోల్పోయారు. ఈ అనుభవాలన్నీ ఆమె కొత్త ఆల్బమ్‌లో ప్రతిబింబిస్తాయని తెలుస్తోంది.2005లో తనకు బ్లాక్‌బస్టర్ హిట్ ఇచ్చిన 'కన్ఫెషన్స్ ఆన్ ఏ డ్యాన్స్ ఫ్లోర్' ఆల్బమ్ ప్రొడ్యూసర్ స్టువర్ట్ ప్రైస్‌తో మడోన్నా మళ్లీ పనిచేస్తున్నారు. ఇది ఆల్బమ్‌పై అంచనాలను మరింత పెంచుతోంది. మరోవైపు, ఈ ఆల్బమ్‌లో పాప్ స్టార్ బ్రిట్నీ స్పియర్స్‌తో కలిసి పనిచేసేందుకు మడోన్నా ప్రయత్నిస్తున్నట్లు కూడా వార్తలు వస్తున్నాయి. సుమారు 23 ఏళ్ల క్రితం 'మీ ఎగైనెస్ట్ ది మ్యూజిక్' పాటతో వీరిద్దరూ సంచలనం సృష్టించారు. బ్రిట్నీ ఒక అద్భుతమైన కళాకారిణి అని, ఆమెతో కలిసి పనిచేయడానికి మడోన్నా ఆసక్తిగా ఉన్నారని బ్రిట్నీ సన్నిహిత వర్గాలు తెలిపాయి.



# 33.6 కేజీ ల ఎండు గంజాయి పట్టివేత



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 15, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :** ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి.జనార్ధన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ జి.గణేష్ , ఇఎస్కే తిరుపతి ఆదేశాల మేరకు ఖమ్మం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్సై చావా శ్రీహరి రావు సిబ్బంది కలిసి భద్రాచలం ఇసుక ర్యాంపు వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా నిలిపి ఉంచిన కార్ ( ఆర్ఇజి నం: ఓడి 30 హెచ్ 3732 ) ను తనిఖీ చేయగా దానిలో 33.6 కేజీ ల ఎండు గంజాయి లభ్యమైంది. ఇట్టి గంజాయి, కారు కి సంబంధించిన వారి కోసం పరిసర ప్రాంతాలలో గాలించగా ఎవరును కనిపించలేదు. కేసు నమోదు చేసి తదుపరి విచారణ నిమిత్తం ఇట్టి గంజాయిని 1 కార్ ను భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్ లో అప్పగించడమైనది. ఈ తనిఖీలలో హెడ్ కానిస్టేబుల్ ఖలీల్ అహ్మద్, కానిస్టేబుల్స్ రమేష్ బాబు, వీరబాబు, ప్రసన్న కుమార్, తిరుపతి, ఉపేందర్ లు పాల్గొన్నారు.

# ఉద్యోగ మోసాలను నివారించడానికి తీసుకోవలసిన చర్యలపై అవగాహన కార్యక్రమం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 15, రంగారెడ్డి ప్రతినిధి:** ఉద్యోగ మోసాల నివారణకు సంబంధించి ఐటీ హబ్ ప్రాంతంలోని ఐస్ప్రౌట్ భవనంలో కో-వర్కింగ్ స్పేస్ ప్రొవైడర్లతో ఒక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కూకట్‌పల్లి డీసీపీ ముఖ్య అతిథిగా హాజరై, ఉద్యోగ మోసాలను నివారించడానికి తీసుకోవలసిన చర్యలపై మార్గదర్శనం అందించారు. కో-వర్కింగ్ స్పేస్‌లను అద్దెకు ఇచ్చే ముందు, సరైన పరిశీలన (డ్యూ డిలిజెన్స్) జరిగేలా చూడటమే ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. ఉదాహరణకు, ఆ స్థలాన్ని ఎవరికి, ఏ ప్రయోజనం కోసం అద్దెకు ఇస్తున్నారు, కంపెనీ నేపథ్యం మరియు చరిత్రను తనిఖీ చేయడం, ప్రజలకు అందిస్తున్న ఉద్యోగాల రకం, ఇచ్చే శిక్షణ స్వభావం, శిక్షణ పొందుతున్న వారి సంఖ్య, మరియు కంపెనీపై గతంలో ఏవైనా కేసులు ఉన్నాయా అనే విషయాలను సరిచూసుకోవడం వంటివి ఇందులో భాగంగా ఉన్నాయి. పూర్తిస్థాయి నేపథ్య పరిశీలన (బ్యాక్‌గ్రౌండ్ వెరిఫికేషన్) తప్పనిసరిగా నిర్వహించాలని డీసీపీ గారు స్పష్టంగా ఆదేశించారు. ఈ సమావేశంలో మాదాపూర్ డివిజన్ ఏసీపీ, మాదాపూర్ ఇన్‌స్పెక్టర్, రైదుర్గం ఇన్‌స్పెక్టర్, మాదాపూర్ మరియు రైదుర్గం ఎస్‌ఐ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ ప్రవర్తనపై అవగాహన కల్పించిన ఎస్ఐ లింగారెడ్డి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 15, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట స్కూల్ బస్సులో సురక్షితంగా ఎక్కడం, దిగడం ఎలా, వరుసలో నిలబడాలని, తోపులాటలు మానుకోవాలని ఎస్ఐ లింగారెడ్డి విద్యార్థులకు సూచించారు. మాంటెస్సోరి పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రత, బాధ్యతాయుతమైన ట్రాఫిక్ ప్రవర్తనపై బుధవారం ఎస్ఐ లింగారెడ్డి అవగాహన కల్పించారు. ప్రమాదాలను నివారించడానికి, ప్రజల భద్రతను నిర్ధారించడానికి ట్రాఫిక్ నియమాలను పాటించడం ప్రాముఖ్యత పోలీసు అధికారులు విద్యార్థులకు వివరించారు. స్కూల్ బస్సులో సురక్షితంగా ఎక్కడం, దిగడం ఎలా, వరుసలో నిలబడాలని, తోపులాటలు మానుకోవాలని, బస్సు పూర్తిగా ఆగే వరకు వేచి ఉండాలని, ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు చేతి పట్టులను (హ్యాండ్‌రైల్స్‌ను) ఉపయోగించాలని, కదులుతున్న బస్సు నుండి ఎప్పుడూ దిగడానికి ప్రయత్నించవద్దని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఏ.ఎస్ఐ ప్రకాష్ తదితరులు ఉన్నారు.

# రహదారి నిబంధనలపై అవగాహన అవసరం : జిల్లా కలెక్టర్ హరిత



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 15, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రేమల గార్డెన్‌లో రహదారి భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో కలెక్టర్ కె .హరిత పాల్గొని విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యత వివరించారు. హెల్మెట్, సీటుబెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మైనర్లు వాహనాలు నడపకూడదని సూచించారు. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు కూడా అవగాహన కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వాగులో చెక్ డ్యామ్ కూల్చివేత పై రైతులు ఆవేదన.....



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 15, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలంలోని కాల్వపల్లి-పొట్టిమర్రి వాగులో చెక్ డ్యామ్ అక్కడ హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్న కాంట్రాక్టర్ తెంపడం తో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక తాడిచెట్టు లోతు చెక్ డాం నిర్మాణం చేపట్టారు. దీంతో పరిసర రైతుల బోరు బావులు భూగర్భజలాలు అడుగంటకుండా ఉపయోగపడేదని రైతులు తెలిపారు. ఎంతో నాణ్యతగా పేపర్ వేసి, జాలి పెట్టుకుంటూ రాగడమట్టి, నల్లమట్టి దానిమీద గోడ కట్టారు. అక్కడ వాగు వచ్చినప్పుడు ఒక రోజు రెండు రోజులు నీళు ్ళ మొత్తం అక్కడే ఆగేవి. కాల్వపల్లి పరిసర ప్రాంత రైతులకు అది పెద్ద జీవనదిగా ఆ చెక్ డాం ఉండేదని, ఆ నీళ్లు కమ్ముకొని ఒక చెరువు లాగా ఒక రెండు కిలోమీటర్ల దూరం నీళ్లు ఆగేది . ఇప్పుడు కాంట్రాక్టర్ ఆ గోడ కూల కొట్టడంతో చుక్క నీరు కూడా ఆగట్లేదని నీళ్లు వచ్చినవి వచ్చినట్టు వెంటనే వెళ్ళిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ ఆ చెక్ డ్యామ్ కట్టిస్తాడా అట్లే వదిలిపెడతాడా అని రైతులు ప్రశ్నిస్తున్నారు. కలెక్టర్ స్పందించి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

# విద్యుత్ ఆర్టిసన్ కార్మికుల నిరవధిక సమ్మెకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ సంపూర్ణ మద్దతు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 15, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా: తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో పాల్గొంటున్న కార్మికులకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ చీఫ్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పూర్తి స్థాయి మద్దతు ప్రకటించారు. యాదాద్రి భువనగిరి జిల్లా డివిజన్ కార్యాలయం ముందు విద్యుత్ ఆర్టిసన్ కార్మికులు తమ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరవధిక సమ్మె చేపట్టారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఏర్పాటు అయి రెండు సంవత్సరాలు గడిచినా అమలు చేయకపోవడం పై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సమ్మెలో పాల్గొన్న తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ, విద్యుత్ ఆర్టిసన్ కార్మికుల డిమాండ్లు పూర్తిగా న్యాయబద్ధమైనవని పేర్కొన్నారు. ఈ సమస్యపై తాను పలుమార్లు "మార్నింగ్ న్యూస్" వేదికగా మాట్లాడినట్టు, అలాగే శాసన మండలిలో కూడా ప్రస్తావించినట్టు గుర్తు చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ని నేరుగా కలిసి సమస్య వివరించినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. ప్రభుత్వం మెడలు వంచాలంటే సమిష్టిగా పోరాటం చేయాల్సిందేనని, కార్మికుల ప్రతి ఉద్యమానికి తెలంగాణ రాజ్యాధికార పార్టీ అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. రాబోయే బీసీ ప్రభుత్వంలో విద్యుత్ ఆర్టిసన్ కార్మికుల సమస్యలన్నీ పరిష్కరించే బాధ్యత తనదేనని భరోసా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ స్థానిక నాయకులు, కార్మిక సంఘ ప్రతినిధులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బతుకమ్మ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు





**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 15, స్టేట్ బ్యూరో :** తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కమర్తపు మురళి తల్లి బతుకమ్మ అనారోగ్యంతో ఇటీవల ఖమ్మంలో మృతిచెందగా, వారి కుటుంబాన్ని పద్మశాలి సంఘం రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, కార్పొరేటర్ వాసాల రమేష్, రాష్ట్ర పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు మెతుకు సత్యం, రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంపీపీ వల్లాల క్రిష్ణహరితో పాటు జిల్లా ఉపాధ్యక్షుడు స్వర్గం నర్సయ్య లు ఖమ్మంలోని వారి నివాసానికి వెళ్లి బుధవారం పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి మృతి పద్మశాలి సమాజానికి తీరనిలోటని వారన్నారు.

# లైఫ్ టైం అచీవ్ మెంట్ అవార్డు అందుకున్న కరాటే బాలు




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 15, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** అంబేద్కర్ జయంతి సందర్భంగా మియాపూర్ లో విక్టరీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ విజయ్ కుమారి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండలం రేణికుంట గ్రామానికి చెందిన కరాటే బాలు (నిరటి బాలనరసయ్య) చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి విక్టరీ ఫౌండేషన్ తరపున లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా కరాటే బాలు మాట్లాడుతూ భవిష్యత్తులో ఇంకా మంచి మంచి సామాజిక సెవలు చేయడానికి ఈ అవార్డు తన బాధ్యతను ఇంకా పెంచిందని ఇలాంటి సేవ చేయడానికి కుటుంబ సభ్యులు, మిత్రుల సహకారం ఎక్కువగా ఉందన్నారు

# బైరి విశ్వనాథం నివాసంలో ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ- జమదగ్ని కళ్యాణ మహోత్సవం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 15, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని సర్వాయి పాపన్న మోకుదెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జర్నలిస్టు బైరి విశ్వనాథం గౌడ్ నివాసంలో ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ- జమదగ్ని, శ్రీ గొల్ల కేతమ్మ మేడల దేవి -మల్లికార్జున స్వామి, కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పుట్ట బంగారం తేచ్చుట, ఎల్లమ్మ, మల్లికార్జున స్వామి పట్నాలు, కళ్యాణం మహోత్సవం అనంతరం హిందూ భోజనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భైరి పాపారాజు గౌడ్, భైరి రమేష్ గౌడ్, బైరి సంపత్ గౌడ్, బైరి నిహారిక- విష్ణు గౌడ్, మురిగాడి రాములు గౌడ్, నలవాల సోమలింగం గౌడ్, భైరగోని శ్రీనివాస్ గౌడ్, మురిగాడి మానస- మధు కుమార్ గౌడ్, నలవాల రమ్య-మహేష్ గౌడ్, శిహర్ష, సన్విత, అను శ్రీ, విహాన్, హిమశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ పల్స్
జాతీయ తెలుగు దినపత్రిక

# కాల్వపల్లిలో రెండవ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 15, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో బుధవారం రాజపేట మండలం కాల్వపల్లి గ్రామంలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈనెల 17 .18 న వరంగల్ లో జరిగే రెండవ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ జిల్లా అధ్యక్షురాలు ఇంజ హేమలత పిలుపు ఇచ్చారు .ఈ కార్యక్రమంలో ఇంజ శ్రీనివాస్, సాయి, మహేష్, కిష్టమ్మ, శ్రీకాంత్, ఎల్లం కుమార్, చరణ్, హరి, భూపాల్, లాస్య, మౌనిక, ప్రవీణ్ కుమార్ లు పాల్గొన్నారు

# విద్యార్థులకు గురుకులాలు గొప్పవరం : జోనల్ ఆఫీసర్ ఎస్.విద్యా రాణి

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 15, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న టిజిఎస్‌డబ్ల్యుఆర్- ఆర్‌జెసిసిఇటి --2026-27 ద్వారా ఇంటర్మీడియట్ (ప్రథమ సంవత్సరం) ప్రవేశాలకు సంబంధించి యాదాద్రి భువనగిరి జిల్లాలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలలో ఉన్న ఖాళీల వివరాలను జోనల్ ఆఫీసర్ ఎస్.విద్యా రాణి, జిల్లా సమన్వయ అధికారి పోతంశెట్టి సుధాకర్ వెల్లడించారు. ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రారంభ తేదీ : 06 ఏప్రిల్ 2026 దరఖాస్తుల చివరి తేదీ : 25 ఏప్రిల్ 2026 ప్రవేశ పరీక్ష తేదీ: 15 మే 2026 (ఉదయం 10:00 నుంచి మధ్యాహ్నం 1:00 వరకు) కళాశాలల వారీగా సీట్ల వివరాలు: రాజపేట కళాశాల (బాలురు): ఎంపిసి - 40, బైపిసి - 40, వలిగొండ కళాశాల (బాలికలు): ఎంపిసి - 40, బైపిసి - 40,భువనగిరి కళాశాల సిఓఇ (బాలురు): ఎంపిసి - 40, బైపిసి - 40, మోత్కూర్ కళాశాల (బాలురు): ఎంపిసి - 40, బైపిసి -40, చౌటుప్పల్ కళాశాల (బాలికలు): ఎంపిసి - 40, బైపిసి - 40,ఆలేరు కళాశాల (బాలికలు): సిఇసి -40, ఎంఈసీ - 40,అడ్డగూడూరు కళాశాల (బాలికలు) : ఎంపిసి - 40, బైపిసి - 40. అర్హత కలిగిన విద్యార్థులు ఈ ఖాళీలను వినియోగించుకొని టిజిఎస్‌డబ్ల్యుఆర్- ఆర్‌జెసిసిఇటి -2026-27 ద్వారా ప్రవేశాలు పొందాలని సూచించడమైనది.దరఖాస్తులు, హాల్ టికెట్లు, ఫలితాలు మరియు కౌన్సెలింగ్‌కు సంబంధించిన పూర్తి వివరాలు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయి.http://tgswreis.telangana.gov.in ద్వారా విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మెరుగైన విద్యను పొందాలని తెలిపారు.

# ప్రవేశ పరీక్షల కోచింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్ హరిత



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 15, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో కాగజ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన ఉచిత కోచింగ్ కేంద్రాన్ని కలెక్టర్ హరిత పరిశీలించారు. 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు పాలిసెట్, గురుకుల ప్రవేశ పరీక్షల కోసం ఈ శిక్షణను ఉపయోగించుకోవాలని సూచించారు.పట్టుదలతో చదివి ఉన్నత విద్య అవకాశాలు సాధించాలన్నారు. అనంతరం జిల్లా పరిషత్ బాలుర పాఠశాలను సందర్శించి మోడల్ స్కూల్ ఏర్పాటుపై అధికారులతో చర్చించారు.

# గ్రామంలో పోషణ్ - పక్వాడ కార్యక్రమం




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 15, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో సిర్పూర్(టి) మండలం వేంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా తల్లుల సమావేశం నిర్వహించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల పౌష్టికాహారం, తొలి 1000 రోజుల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.పిల్లల సమగ్ర అభివృద్ధికి సరైన పోషణ అవసరమని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ లెండుగురే సత్తయ్య, ఉప సర్పంచ్ రాజు కుమార్, సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశం

## అధికారుల తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 15, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామంలో గల వాసవి ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గ స్థాయి అధికారుల సమీక్షా సమావేశం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, నియోజకవర్గంలో ఉన్నటువంటి మండల ఎంపీడీవో, తహసీల్దార్లు, ఏఈలు, డిఇలు, భూర్గంపహాడ్ ఎస్ ఐ మేడ ప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ మండలాల అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల విషయమై మాట్లాడుతూ కొన్ని మండలాలలో అధికారుల తీరు అంత మంచిగా లేదని, అస్తవ్యస్తంగా ఉందని, ఎక్కడి వేసిన గొంగలీ అక్కడే ఉందని మండిపడ్డారు. కొన్ని మండలాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పైలాన్ ప్రాజెక్టు విషయాల్లో పనులు నత్తనడకగా సాగుతున్న తీరుపై అధికారులను ప్రశ్నించారు. కొన్ని కొన్ని ప్రాంతాలలో బేస్మెంటు లెవెల్ కు వచ్చిందని కొన్ని ప్రాంతాలలో కొన్ని ఇండ్లు పూర్తయ్యాయని, ఇంకా కొన్ని ఇండ్లు పెండింగ్లో ఉన్నాయని అధికారులు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఇందిరమ్మ ఇండ్ల విషయంలో అధికారుల ధోరణి ఇదే విధంగా ఉంటే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అధికారులు తీరు మార్చుకోకపోతే వేటు తప్పదని ఘాటుగా హెచ్చరించారు. మే నెల చివరి కల్లా ఇందిరమ్మ ఇండ్ల విషయంలో పూర్తి వివరణ ఇవ్వాల్సింది గా అధికారులను ఎమ్మెల్యే పాయం కోరారు. ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకను ప్రభుత్వమే సప్లై చేస్తుందని, లబ్ధిదారులు ఎవరు కూడా అధిక ధరలకు పెట్టి ఇసుకను కొనవద్దని దీనికి ప్రభుత్వమే మన ఇసుక మన వాహనం ద్వారా సప్లై చేస్తుందని, కాబట్టి టోకెన్లను తహసీల్దారు కార్యాలయంలో తీసుకుని ఇండ్లు పూర్తి చేసుకోవాలని సూచించారు. మళ్ళీ రివ్యూ మీటింగ్ జూన్ మొదటి వారం లో ఉంటుందని, అప్పటి కల్లా పెండింగ్ పనులు పూర్తి చేయాలని, పినపాక నియోజకవర్గం లో త్వరగా ఇందిరమ్మ ఇండ్లు పూర్తి కావాలని అధికారుల ను కోరారు.

## మహారాష్ట్రలోని అమరావతి జిల్లాలో

# వెలుగుచూసిన దారుణమైన లైంగిక వేధింపుల ఉదంతం

### 108 మంది మైనర్ బాలికలను ట్రాప్ చేసి అశ్లీల వీడియోలు

### కామాంధుడి ఇంటిపై జేసీబీ యాక్షన్





**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 15, సెంట్రల్ బ్యూరో:** మహారాష్ట్రలోని అమరావతి జిల్లాలో వెలుగుచూసిన దారుణమైన లైంగిక వేధింపుల ఉదంతం దేశవ్యాప్తంగా కలకలం రేపుతోంది. సుమారు 180 మంది మైనర్ బాలికలను వాట్సాప్ స్నాప్‌చాట్ వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా ట్రాప్ చేసి వారిని లైంగికంగా వేధించడమే కాకుండా అశ్లీల వీడియోలు చిత్రీకరించాడో నీచుడు. ఈ ఘటన వెలుగులోకి రావడంతో నిందితుడు మహమ్మద్ అయాజ్ అలియాస్ తన్వీర్ (19) ఇంటిపై అధికారులు బుల్డోజర్ ట్రీట్ మెంట్ ఇచ్చారు. సదరు రాక్షసుడి ఇంటి వద్ద అక్రమ కట్టడాలను మున్సిపల్ అధికారులు కూల్చివేశారు. ఈ సందర్భంగా ఎలాంటి ఉద్రిక్తతలు చోటు చేసుకోకుండా భారీగా పోలీసు బలగాలను మోహరించారు. బీజేపీ ఎమ్మెల్యే ప్రవీణ్ తాయడే స్వయంగా ఈ చర్యను పర్యవేక్షించారు.

బ్లాక్ మెయిల్ వ్యభిచార కూపంలోకి:

నిందితుడు అయాజ్ దారుణాలు సంచలనం రేపాయి. సోషల్ మీడియా వేదికల ద్వారా మైనర్ బాలికలను "లవ్ ట్రాప్" లోకి దింపిన నిందితుడు వారిని ముంబై, పుణే వంటి నగరాలకు తీసుకెళ్లి సుమారు 350 వరకు అశ్లీల వీడియోలు చిత్రీకరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ వీడియోలతో బాలికలను బ్లాక్ మెయిల్ చేస్తూ వారిని వ్యభిచార కూపంలోకి నెట్టినట్లు రాజ్యసభ ఎంపీ అనిల్ బోండే పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితుడి ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పోలీసులు రంగంలోకి దిగి ఏప్రిల్ 11న అతడిని అరెస్ట్ చేశారు.

నిందితుడికి ఎంఐఎంతో లింక్ ఆరోపణలు!

నిందితుడు అయాజ్ గతంలో (ఎంఐఎం) పార్టీలో పనిచేశాడని, ఆ పార్టీ అమరావతి అధ్యక్షుడు హాజీ ఇర్ఫాన్ ఖాన్ నుంచి నియామక పత్రం అందుకున్న వీడియోలు బయటకు వచ్చాయి. అయితే ఈ ఆరోపణలను ఎంఐఎం పార్టీ ఖండించింది. అయాజ్ కేవలం గత గ్రామ పంచాయతీ ఎన్నికల సమయంలో సోషల్ మీడియా బాధ్యతలు చూశాడని, పనితీరు బాగోలేక అప్పుడే అతడిని పార్టీ నుంచి బహిష్కరించామని ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు సయ్యద్ ముజీబ్ స్పష్టం చేశారు. ప్రస్తుతం అతడికి పార్టీతో ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు. ఈ కేసులో ఇప్పటివరకు అయాజ్‌తో పాటు ఉజర్ ఖాన్ అనే మరో వ్యక్తిని మరియు మరో ఇద్దరు అనుమానితులను పోలీసులు అరెస్ట్ చేశారు. అయాజ్, ఉజర్‌లు తమ నేరాన్ని అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడి మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్న అధికారులు, అందులోని అశ్లీల వీడియోలను ఎవరికైనా షేర్ చేశాడా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడికి కోర్టు ఏడు రోజుల పోలీసు కస్టడీ విధించింది.

## ఎమ్మెల్యే పై తప్పుడు సందేశాలు ఇస్తున్న వారిపై

# తక్షణమే చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు







**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 15, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** బిఆర్ఎస్ పార్టీకి చెందిన కొందరు వ్యక్తులు సోషల్ మీడియా వేదికలైన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రతిష్టను దెబ్బతీసేలా అసత్యాలతో కూడిన పోస్టులు చేస్తూ ప్రజలకు తప్పుడు సందేశాలు ఇస్తున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు యాదగిరిగుట్ట డిఎస్పీ మరియు ఆలేరు ఎస్‌హెచ్ఓ లకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆలేరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ముందంజలో నిలపడానికి అహర్నిశలు కృషి చేస్తూ అభివృద్ధి దిశగా నిత్యం ప్రజల్లో ఉంటున్నారని అన్నారు. అలాంటి నాయకుడి పై తప్పుడు ప్రచారం చేయడాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. తప్పుడు ప్రచారాలను ప్రోత్సహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు నీచ రాజకీయాలు మానుకోవాలని సూచించారు. యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన బిఆర్ఎస్ (కేసీఆర్ - కల్ట్ 2.0) పేరుతో సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని అయన తీవ్రంగా ఖండించారు.ఈ కార్యక్రమంలో బైరాన్ నగర్ సర్పంచ్ కంపరాజు వెంకటేశ్వరరాజు, మండల నాయకులు కంతి నాగరాజు, వీరభద్రం రాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ హామీల అమలుపై గళమెత్తనున్న ఉద్యమకారులు

### 18న హైదరాబాద్ తార్నాకలో రాష్ట్ర స్థాయి కీలక సమావేశం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 15, మహబూబాబాద్ ప్రతినిధి :**
తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం ఈ నెల 18వ తేదీన హైదరాబాద్ తార్నాకలో ఘనంగా మర్రి చెన్నారెడ్డి నివాసం సమీపంలోని ఓ వేడుకల మందిరంలో ఈ కార్యక్రమం జరగనుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉద్యమకారులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా ఏర్పాట్లు కొనసాగుతున్నాయి.ఈ సమావేశాన్ని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు సీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. డోర్నకల్ మండలం ములకలపల్లి గ్రామంలో కోదాటి వెంకన్న, బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు…ఈ సందర్భంగా కోదాటి వెంకన్న మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలు విషయంలో ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యమకారులు పెద్ద ఎత్తున హాజరై తమ అభిప్రాయాలు తెలియజేయాలని పిలుపునిచ్చారు.ఈ కీలక సమావేశానికి మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ విజయశాంతి తదితర ప్రముఖులు హాజరుకానున్నారు. సమావేశంలో ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలు, ఉద్యమకారుల సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించనున్నారు.అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఉద్యమకారులు గట్టిగా డిమాండ్ చేయనున్నట్లు తెలిపారు.

## ఒక్క దెబ్బతో దివాలా తీసిన పాకిస్థాన్..

# చరిత్రలో తొలిసారి ఆ పని చేసేందుకూ రెడీ..




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 15 :** పాకిస్థాన్ కు వరుస షాకులు తగులుతున్నాయి. అసలే ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్న ఆ దేశ ఆర్థిక పరిస్థితిపై ఇప్పుడు మరో పిడుగు పడింది. తమ వద్ద తీసుకున్న 3 బిలియన్ డాలర్లు అంటే సుమారు రూ. 2.79 లక్షల కోట్లు కట్టాలని యూఏఈ డిమాండ్ చేసింది. అప్పు తీర్చేందుకు గడువు కాలాన్ని పొడిగించాలని ప్రాధేయపడినా యూఏఈ అందుకు అంగీకరించలేదు. దాంతో పాకిస్థాన్ తీవ్ర ఇబ్బందుల్లో పడింది.పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా పాకిస్థాన్ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన విషయం తెలిసిందే. ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులు చేపట్టడంతో ప్రతీకారంగా ఇరాన్ హార్మోజ్ జలసంధిని మూసి వేసింది. దాంతో ఒక్కసారిగా ప్రపంచ దేశాలు చమురు, గ్యాస్ సంక్షోభంలో మునిగిపోయాయి. ప్రపంచ దేశాలతోపాటు పాకిస్థాన్ కూడా ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. అసలే అంతంత మాత్రంగా ఉన్న ఆ దేశ ఆర్థిక పరిస్థితి పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా అనేక ఇబ్బందులు వచ్చి పడ్డాయి.ఇదే సమయంలో తమ వద్ద తీసుకున్న 3 బిలియన్ డాలర్లను వెంటనే చెల్లించాలని యూఏఈ వార్నింగ్ ఇవ్వడంతో పాకిస్థాన్ పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఈ క్రమంలో డబ్బు కోసం పాకిస్థాన్ ఆయా దేశాలు, అంతర్జాతీయ సంస్థలవైపు చూస్తున్నట్లు సమాచారం. ఇక ఐఎంఎఫ్ నుంచి దాదాపు 1.3 బిలియన్ డాలర్ల కోసం పాకిస్థాన్ ఎదురుచూస్తోంది. ఈ నిధులు ఐఎంఎఫ్ ఇస్తే పాకిస్థాన్ కు కొంత ఊరట లభించే అవకాశం ఉంది.అలాగే చరిత్రలో తొలిసారిగా చైనా కరెన్సీలో రుణం తీసుకోవాలని పాకిస్థాన్ చూస్తున్నట్లు స్పష్టం అవుతోంది. దీనికోసం పాకిస్థాన్ పాండా బాండ్లను జారీ చేసేందుకు రెడీ అవుతున్నట్లు తెలుస్తోంది. మరోవైపు గత కొన్నేళ్లుగా అంతర్జాతీయ మార్కెట్లకు దూరంగా ఉన్న పాకిస్థాన్.. ఇప్పుడు మళ్లీ ఆ రూట్ లో వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు యూరో బాండ్లు, ఇస్లామిక్ బాండ్ల ద్వారా నిధులు సేకరించాలని యత్నిస్తున్నట్లు సమాచారం. దీంతో పాకిస్థాన్ త్వరలోనే యూఏఈకు నిధులు ఇవ్వకపోతే పాకిస్థాన్ దివాలా తీసే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# అండమాన్ సముద్రంలో పడవ బోల్తా.. 250 మంది గల్లంతు..!

**అండమాన్ సముద్రంలో ఘోర ప్రమాదం రోహింగ్యా శరణార్థులతో వెళ్తున్న పడవ బోల్తా.**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 15 :** అండమాన్ సముద్రంలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. రోహింగ్యా శరణార్థులతో వెళ్తున్న పడవ బోల్తా పడింది. ఈ ఘటనలో 250 మంది గల్లంతైనట్లు ఐక్యరాజ్యసమితి శరణార్థుల హై కమిషనర్, అంతర్జాతీయ వలస సంస్థ ఈ మేరకు ఉమ్మడి ప్రకటనలో తెలిపాయి.బంగ్లాదేశ్‌లోని టెక్నాఫ్ ప్రాంతం నుంచి 250 మంది శరణార్థులతో బయల్దేరిన పడవ మలేషియా వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. సముద్రంలో బలమైన ఈదురుగాలులు, అలల ఉధృతికి బోల్తా పడినట్లు ఐక్యరాజ్యసమితి శరణార్థి సంస్థలు తెలిపాయి. అంతేకాదు, ప్రమాద సమయంలో పడవలో పరిమితికి మంచి ప్రయాణికులు ఉండటం కూడా ప్రమాదానికి కారణమని పేర్కొంది. ప్రమాద సమాచారం తెలియగానే అధికారులు వెంటనే రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు. గల్లంతైన వారి కోసం సముద్రంలో తీవ్రంగా గాలిస్తున్నారు.రోహింగ్యాలు మలేషియాకు చెందిన వారే. కాకపోతే అక్కడి సైన్యం మారణహోమం నుంచి తప్పించుకునేందుకు 2017లో లక్షలాది మంది రోహింగ్యాలు బంగ్లాదేశ్‌కు వలసవెళ్లిపోయారు. దీంతో బంగ్లాదేశ్‌లో శరణార్థి శిబిరాలు కిక్కిరిసిపోయాయి. ఇటీవలే అక్కడి పరిస్థితిలు కూడా అనుకూలంగా లేకపోవడంతో వారు మలేషియా, ఇండోనేషియా, థాయ్‌లాండ్ వంటి పొరుగు దేశాలకు తరలివెళ్తున్నారు. ఈ క్రమంలో ఇలా ప్రమాదకరంగా సముద్ర ప్రయాణం చేస్తూ ప్రమాదాలబారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారు.

# తెలంగాణ హైకోర్టు పవన్ ఖేరాకు ఇచ్చిన బెయిల్ పై సుప్రీంకోర్టు స్టే

**అసోం సీఎం భార్య పెట్టిన కేసులో..**




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 15, న్యూఢిల్లీ:** తెలంగాణ హైకోర్టు పవన్ ఖేరాకు ఇచ్చిన బెయిల్ పై సుప్రీంకోర్టు స్టే : అసోం సీఎం భార్య పెట్టిన కేసులో..కాంగ్రెస్ సీనియర్ నేత పవన్ ఖేరా బెయిల్ రద్దు చేసింది సుప్రీంకోర్టు. అసోం సీఎం హిమంత బిస్వా శర్మ భార్యకు పలు పాస్ పోర్టులు ఉన్నాయంటూ ఆమెపై చేసిన వ్యాఖ్యలకు సంబంధించి.. గౌహతి పోలీసులు పవర్ ఖేరాపై కేసు నమోదు చేశారు. ఈ కేసు విషయంపై హైదరాబాద్ వచ్చిన అసోం పోలీసుల తీరుకు నిరసనగా.. పవన్ ఖేరా తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. తెలంగాణ హైకోర్టు పవన్ ఖేరాకు అరెస్ట్ కాకుండా బెయిల్ మంజూరు చేసింది. పవన్ ఖేరాకు తెలంగాణ హైకోర్టు ఇచ్చిన బెయిల్ ను సవాల్ చేస్తూ.. అసోం పోలీసులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటీషన్ పై 2026, ఏప్రిల్ 15వ తేదీన విచారణ చేసిన సుప్రీంకోర్టు.. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన బెయిల్ పై స్టే విధించింది. ఈ కేసు విషయంలో తెలంగాణ హైకోర్టుకు పరిధి లేదని అసోం పోలీసులు వాదించటంతో.. సుప్రీంకోర్టు ఈ తీర్పు వెల్లడించింది. కాంగ్రెస్ నాయకుడు పవన్ ఖేరా.. తనకు మధ్యంతర బెయిల్ కావాలి అనుకుంటే అసోంలోని కోర్టులో పిటీషన్ దాఖలు చేసుకోవచ్చని.. ఈ స్వేచ్ఛ ఆయనకు ఉందని స్పష్టం చేసింది సుప్రీంకోర్టు.అసోం సీఎం హిమంత బిస్వా శర్మ భార్య రినికి భుయాన్ శర్మకు పలు పాస్ పోర్టులు ఉన్నాయని.. ఈ విషయాన్ని ఎన్నికల అఫిడవిట్ లో సీఎం వెల్లడించలేదని.. ఆమెకు విదేశాల్లో ఆస్తులు కూడా ఉన్నాయని పవన్ ఖేరా మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ ఆరోపణలు అవాస్తవం అని.. పవన్ ఖేరాపై అసోం రాజధాని గౌహతిలో కేసు నమోదు చేశారు ఆమె. ఈ కేసుపై పవన్ ఖేరా.. తెలంగాణ హైకోర్టు నుంచి మధ్యంతర బెయిల్ పొందారు. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన బెయిల్ పై స్టే విధించింది సుప్రీంకోర్టు.

# సంగారెడ్డి జిల్లాలో ఉపాధి హామీ పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ సమీక్ష



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 15, సంగారెడ్డి ప్రతినిధి :** ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె ఈ మేరకు సూచనలు చేశారు.జిల్లాలో చేపట్టిన స్కూల్ కాంపౌండ్ వాల్స్, పాఠశాలల మరుగుదొడ్లు, జీపీ బిల్డింగ్స్, మహిళా సంఘ భవనాల నిర్మాణ పనులు నిర్దేశిత కాలపట్టికలో పూర్తి చేయాలని కలెక్టర్ పి.ప్రావీణ్య స్పష్టం చేశారు. ప్రతి పనిని నాణ్యతతో చేపట్టి, ప్రజలకు ఉపయోగకరంగా ఉండేలా చూడాలని ఆమె సూచించారు.జిల్లాలో కొనసాగుతున్న పనుల ప్రగతి సంతృప్తికరంగా లేని చోట్ల వెంటనే చర్యలు తీసుకోవాలని, పనుల్లో ఆలస్యం జరగకుండా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని కలెక్టర్ అన్నారు. ముఖ్యంగా పాఠశాలల్లో కాంపౌండ్ వాల్‌లు, టాయిలెట్స్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసి విద్యార్థులకు భద్రతా వాతావరణం కల్పించాలని ఆమె ఆదేశించారు.మహిళా సంఘ భవనాల నిర్మాణం ద్వారా స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలు మరింత బలోపేతం అవుతాయని, ఈ పనులను ప్రాధాన్యతతో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామ స్థాయిలో పర్యవేక్షణ పెంచి, పనుల నాణ్యతను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.డిఆర్డిఏ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖలు సమన్వయంతో పనిచేసి పనులను సమయానికి పూర్తి చేయాలని, ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా పారదర్శకంగా అమలు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి లలిత కుమారి, డీఈఓ వెంకటేశ్వర్లు, పీడీ డిఆర్డిఏ జ్యోతి, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కాగజ్‌నగర్ డిగ్రీ కాలేజీలో ఆర్థిక అంశాలపై ఉపన్యాసం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 15, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పశ్చిమ ఆసియా దేశాల మధ్య యుద్ధ పరిణామాలు, వాటి ప్రభావం భారత ఆర్థిక వ్యవస్థపై అనే అంశంపై విస్తృత ఉపన్యాసం నిర్వహించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. ఆర్. గోపాలకృష్ణ విద్యార్థులకు వివరించారు. ప్రిన్సిపల్ శ్రీదేవి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు ప్రపంచ పరిణామాలపై అవగాహన పెంచుతాయని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ కొరత లేదు: కలెక్టర్ పి.ప్రావీణ్య



**హైదరాబాద్ పల్స్ న్యూస్ ఏప్రిల్ 15, సంగారెడ్డి ప్రతినిధి :** సంగారెడ్డి జిల్లాలో ఎల్పీజీ వంట గ్యాస్ కొరత లేదని, సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ లో నిర్వహించిన జిల్లా స్థాయి ఎల్పీజీ సరఫరా మానిటరింగ్ కమిటీ సమీక్ష సమావేశంలో కలెక్టర్ ఈ ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మాధురి, పౌర సరఫరాల శాఖ, పోలీస్ శాఖ అధికారులు, గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు. జిల్లాలో కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించే చర్యలను సహించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలకు అవసరమైన వంట గ్యాస్‌ను ఇంటి వద్దకే సమయానికి అందేలా చూడాలని అధికారులకు సూచించారు.సంక్షేమ హాస్టళ్లు, ప్రభుత్వ ఆసుపత్రులకు గ్యాస్ సరఫరాలో కొరత లేకుండా చూడాలని, అక్రమ నిల్వలపై విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. డిమాండ్‌కు అనుగుణంగా స్టాక్ నిర్వహణతో పాటు అదనంగా 15శాతం నిల్వలను ఏర్పాటు చేయాలని సూచించారు.గ్యాస్ ఏజెన్సీలు అవసరమైన స్టాక్‌ను ముందుగానే సమకూర్చుకోవాలని, వినియోగదారుల బుకింగ్‌లను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుని ఇంటింటికీ వంట గ్యాస్ సరఫరా జరిగేలా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## కోహ్లీ క్లాస్ ఇన్నింగ్స్...

# ఆర్సీబీకి మరో గెలుపు

ఐపీఎల్ 2026లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) అద్భుతమైన ఫామ్‌ను కొనసాగిస్తోంది. సొంత మైదానం చిన్నస్వామి స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్‌జీ) జట్టుపై 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. బౌలర్లు సమష్టిగా రాణించి లక్నోను తక్కువ స్కోరుకే కట్టడి చేయగా, బ్యాటర్లు సమర్థంగా లక్ష్యాన్ని ఛేదించారు.టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న ఆర్సీబీకి బౌలర్లు శుభారంభం ఇచ్చారు. క్రమం తప్పకుండా వికెట్లు తీస్తూ లక్నో బ్యాటింగ్ లైనప్‌పై ఒత్తిడి పెంచారు. ఫలితంగా లక్నో జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 146 పరుగులకు ఆలౌట్ అయింది. ఆ జట్టులో మిచెల్ మార్ష్ (40), ఆయుష్ బదోని (38), ముకుల్ చౌదరి (39) మినహా మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. ఆర్సీబీ బౌలర్లలో యువ పేసర్ రసిఖ్ సలామ్ దార్ 24 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టి లక్నో పతనాన్ని శాసించాడు. భువనేశ్వర్ కుమార్ 3 వికెట్లతో రాణించాడు.అనంతరం 147 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆర్సీబీకి విరాట్ కోహ్లీ (34 బంతుల్లో 49) గట్టి పునాది వేశాడు. కేవలం ఒక్క పరుగుతో అర్ధశతకం చేజార్చుకున్నప్పటికీ, జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఆ తర్వాత కెప్టెన్ రజత్ పటిదార్ (13 బంతుల్లో 27), జితేశ్ శర్మ (9 బంతుల్లో 23) మెరుపు ఇన్నింగ్స్‌లతో విరుచుకుపడటంతో ఆర్సీబీ 15.1 ఓవర్లలోనే 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని పూర్తి చేసింది. లక్నో బౌలర్లలో ప్రిన్స్ యాదవ్ 3, అవేష్ ఖాన్ 2 వికెట్లు తీశారు.

## పరగడుపున పండ్లు తినవచ్చా? ఆరోగ్య నిపుణులు ఏం చెబుతున్నారంటే..!




పరగడుపున పండ్లు తినొచ్చా? తినకూడదా? తింటే ఏమవుతుంది? చాలామందిలో మెదిలే ప్రశ్న ఇది. ఈ అంశంపై ఒక్కొక్కరు ఒక్కో అభిప్రాయం వ్యక్తం చేస్తుంటారు. కొందరు ఖాళీ కడుపుతో పండ్లను తీసుకోవద్దని చెబితే.. మరికొందరు ఖాళీ కడుపుతోనే పండ్లను తినాలని చెబుతుంటారు. మరి నిజంగా పరగడుపున పండ్లు తినొచ్చా? తింటే ఎలాంటి పండ్లను తినాలి? ఎలాంటి పండ్లను తినకూడదు? పూర్తి వివరాలు ఈ కథనంలో తెలుసుకుందాం..ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఉదయం పూట ఖాళీ కడుపుతో పండ్లు తినవచ్చు. అయితే, ఎలాంటి పండ్లు తింటున్నారనేదే ఇక్కడ కీలకం. ఉదయాన్నే పరగడుపున ఆపిల్, బొప్పాయి, పుచ్చకాయ వంటి పండ్లను తింటే ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. అరటిపండు తినకూడదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

**ఖాళీ కడుపుతో పండ్లు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు..**

ఉదయాన్నే పండ్లు తినడం వలన జీర్ణక్రియ మెరుగుపడుతుంది. పండ్లు తేలికగా, సులభంగా జీర్ణమవుతాయి. శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. పండ్లలో ఉండే పీచుపదార్థం, విటమిన్లు, ఖనిజాలు శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తాయి. కడుపు నిండిన భావన కలిగి, పదేపదే తినే అలవాటు తగ్గుతుంది.

**ఇది అందరికీ వర్తిస్తుందా?**

ఖాళీ కడుపుతో పండ్లు తినడం అందరికీ సరికాదు. అజీర్తి, యాసిడ్ రిఫ్లక్స్ సమస్యలు ఉన్నవారు ఉదయాన్నే పండ్లు తినడం వలన దుష్ప్రభావాలు కలుగుతాయి. ప్రధానంగా నారింజ, అరటిపండ్లు లాంటివి ఉదర సమస్యలకు దారితీస్తాయి. బొప్పాయిని కూడా మితంగా తీసుకోవడం మంచిది.

**పండ్లు ఎలా తినాలి..?**

ఎప్పుడైనా సరే తాజా పండ్లనే తినాలి. పండ్ల రసాన్ని తాగడం కంటే వాటిని నేరుగా తినడం వలన ఎక్కువ ప్రయోజనం ఉంటుంది. అయితే, అన్ని రకాల పండ్లను కలిపి ఒకేసారి అధిక పరిమాణంలో తినకూడదు. పండ్లు తిన్న వెంటనే ఆహారం తినడం కూడా మంచిదికాదు.

## ఆరోగ్యసిరి... ఉసిరి



**'సూరిమాను' అసలు పేరు. జనవ్యవహారంలో ఉసిరిమాను అయ్యింది. సూరి అంటే సూర్యుడు. ఉసిరిలో సూర్యతేజస్సు ఉంది. అందుకని ఆదివారం నాడు ఉసిరిని పూజించాలే గాని దంచుకుని, వండుకుని తినొద్దని ఓ గౌరవపూర్వక ఆచారం ఉంది!**

ఉసిరికాయ, తానికాయ,



కరక్కాయ మూడింటినీ త్రిఫలాలంటారు. ఇవి లేకుండా ఆయుర్వేద ఔషధాలు లేనట్టే, ఉసిరి లేని భోజనం కూడా అసంపూర్ణం. ఉసిరి ఎంతటి ఔషధమో అంతటి కూరగాయ! దాన్ని వండుకోవాలంటే యుక్తి కావాలి. పాకశాస్త్రగ్రంథాలు ఉసిరికాయతో అనేక వంటకాలను వివరించాయి.

**క్షేమకుతూహలంలో ఉసిరికాయల కూర:** పెద్దవిగా ఉన్న ఉసిరికాయలకు నూనె పట్టించి 'అంగారపాకం' అంటే నిప్పుల మీద లోపలి గుజ్జంతా ఉడికేవరకూ కాల్చాలి. ఓవెన్లున్న వాళ్లు గ్రిల్ చేయొచ్చు. పైన మాడు వలిచేసి, గింజ ఏరేసి లోపలి గుజ్జు మాత్రమే తీసుకోండి. మట్టి లేదా గాజు మూకుడులోతాలింపు గింజలు వేగించి ఇష్టమైన సుగంధ ద్రవ్యాలు, తగినంత ఉప్పు, మిరియాలపొడి కలిపి అందులో ఈ ఉసిరిగుజ్జు చేర్చి కాసేపు మగ్గ బెడితే ఉసిరి కాయల కూర సిద్ధం అయినట్టే! లోహపు బాండీల్లో వండవద్దనేది చెప్పదగిన సూచన. ఇది జీర్ణశక్తిని పెంచుతుంది!

**చక్రదత్తలో ఉసిరి హల్వా:** చక్రదత్త అనే ఆయుర్వేద గ్రంథంలో ఉసిరి హల్వా తయారీని వివరించింది. తాజా ఉసిరికాయ ముక్కల్ని తీసుకుని కొద్దికొద్దిగా ఉసిరికాయల జ్యూసు పోస్తూ మెత్తగా నలిగేలా దంచి అందులో తగినంత చక్కెర, తేనె, కొద్దిగా నెయ్యి కలపాలి. ఇది ఉసిరికాయల హల్వా. చ్యవనప్రాశ లేహ్యంతో సమానమైన ఔషధం. దీన్ని ఫ్రిజ్‌లో భద్రపరచి రోజూ ఒక చెంచా చొప్పున తీసుకుంటే, 80 యేళ్ళ వయసువాళ్లు కూడా యవ్వనవంతులు అవుతారంటుంది చక్రదత్త. స్కూలుకెళ్ళే పిల్లలకు రోజూ పెడితే జ్ఞాపకశక్తి పెరుగుతుంది.

తెలుగువారి నల్లపచ్చడి: బాగా కండ ఉన్న ఉసిరికాయల్ని ముక్కలుగా తరిగి ఒక పింగాణీ జాడీలోపల నూనె పట్టించి అందులోకి తీసుకోండి. ఈ ముక్కల పైన 3-4 చెంచాల పసుపు. తగినంత ఇంగువపొడి చల్లి, బాగా కలిపి ముక్కలు మునిగే వరకూ నువ్వులనూనె పోసి కదల్చకుండా ఒక పక్కన ఉంచాలి. 3-4 రోజుల్లో ముక్కలు మెత్తబడి ఉంటాయి. ఆ ముక్కల్ని మెత్తగా దంచి, లేదా మిక్సీపట్టి తగినంత సైంధవలవణం చేర్చి మూతబెట్టి, పైన ఒక తెల్లగుడ్డతో వాసెనగట్టి కనీసం 3 నెలలు కదల్చకుండా భద్రపరచాలి. ఇది వాతావరణ ప్రభావాన నల్లగా మారుతుంది. ఫ్రిజ్‌లోనే ఉంచితే నలుపు రాదు. దీని రుచిని శివుడు కూడా వర్ణించలేడంటాడు, క్షేమకుతూహలం పాకశాస్త్రగ్రంథంలో క్షేమశర్మ. ఒక వారానికి సరిపడా ఇవతలకు తీసుకుని, కొత్తిమీర వగైరా కలిపి తాజాగా తాలింపు పెట్టుకుని రోజూ ఒక చెంచా మోతాదులో మొదటి ముద్దగా తినేవారికి ఏ రోగాలూ రావు. షుగరు వ్యాధి ఉన్నవారు పసుపు కూడా చెరి సగంగా ఈ పచ్చడితో కలిపి తింటే మంచిది.

**మామిడికాయతో కలిపి పప్పు:** మామిడి లాగానే ఇంచుమించు ఏడాది పొడవునా ఉసిరికాయలు దొరుకుతున్నాయి. కాబట్టి తాజాగా తినటానికి ఒకప్పటికన్నా సౌలభ్యం ఉంది. మామిడి కాయ ముక్కలతో పాటుగా ఉసిరికాయ ముక్కలు కూడా కలిపి పప్పుగానీ, పులుసుగానీ, పచ్చడిగానీ చేసుకుంటే, ఉసిరివలన కలిగే ప్రయోజనాలన్నీ అదనంగా దొరుకుతాయి. ఉసిరికాయ వాతాన్ని తగ్గిస్తుంది. కఫాన్ని కరిగిస్తుంది. విషదోషాల్ని పోగొట్టే గుణం దీని కుంది. కంటి చూపుని పెంచుతుంది. జ్ఞాపకశక్తిని పెంచుతుంది. దీని రసంలో మిరియాల పొడి, పసుపు కలిపి రోజూ తాగుతూ ఉంటే గొప్ప ఇమ్యూనిటీ బూస్టర్‌గా పనిచేస్తుంది.. ముసలితనం రాకుండా కాపాడుతుంది. రక్తస్రావాన్ని ఆపుతుంది. స్త్రీ పురుషుల లైంగిక సమర్థతల్ని పెంచుతుంది. బీపీ షుగరు పైన పనిచేస్తుంది. ఉసిరికాయ దొరికితే వదలకండి. ఆరోగ్యసిరి కాయలివి!

**- డా. జి వి పూర్ణచందు, 94401 72642**

# ఆ ఇద్దరు.. గ్రామాభివృద్ధికి ఆటంకం!
# పంచాయతీ భవనం నిర్మాణానికి అడ్డుగా....

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 15, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి::**
ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని సరండి గ్రామం ప్రస్తుతం భూ వివాదంతో అశాంతి వాతావరణాన్ని ఎదుర్కొంటోంది. గ్రామాభివృద్ధికి ఎంతో కీలకమైన పంచాయతీ కార్యాలయం నిర్మాణం, కొందరి వ్యక్తిగత ప్రయోజనాల వల్ల మళ్లీ నిలిచిపోయే పరిస్థితి ఏర్పడింది. ఏండ్లుగా ఎదురు చూస్తున్న గ్రామస్తుల కల మరోసారి ఆవిరైపోయే పరిస్థితి నెలకొనడంతో గ్రామంలో ఆందోళన, అసహనం స్పష్టంగా కనిపిస్తోంది. సరండి గ్రామానికి పంచాయతీ కార్యాలయం నిర్మాణం అనేది ఏండ్లుగా గ్రామ ప్రజల కలగా మారింది. పాలకులు మారినా, ప్రభుత్వాలు మారినా గ్రామానికి ఒక సొంత పంచాయతీ భవనం ఏర్పాటు కాలేదు. గ్రామస్థులు ఎన్నో సార్లు అధికారులను సంప్రదించినా, భూమి సమస్యలతో ఈ నిర్మాణం వాయిదా పడుతూ వచ్చింది. గ్రామంలో సమావేశాలు, ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించడానికి సరైన స్థలం లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో అయితే పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. ఈ నేపథ్యంలో పంచాయతీ భవనం నిర్మాణం అత్యవసరంగా మారింది. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో మొహర్లే బాపూజీ అత్యధిక మెజారిటీతో సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. గ్రామాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని ఇచ్చిన హామీతో ప్రజలు ఆయనను ఎన్నుకున్నారు. ముఖ్యంగా పంచాయతీ కార్యాలయం నిర్మాణం పూర్తి చేయాలన్న లక్ష్యంతో ఆయన ముందుకు సాగుతున్నారు. అయితే, ఆయన చేపట్టే ప్రతి అభివృద్ధి కార్యక్రమానికి కొందరు అడ్డంకులు సృష్టిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. పంచాయతీ భవనం నిర్మాణానికి కేటాయించిన స్థలంపై వివాదం మరింత తీవ్రమైంది. వివాదాస్పద స్థలం... ప్రభుత్వ వినియోగంలోనే గ్రామస్థుల వివరాల ప్రకారం.. ప్రస్తుతం వివాదంలో ఉన్న స్థలం గతంలోనే గ్రామానికి చెందినదిగా గుర్తింపు పొందింది. ఆ స్థలంలో ఏండ్లుగా ప్రభుత్వ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయబడింది. అంతేకాకుండా, మాలి సంఘం జెండా కూడా అదే ప్రదేశంలో ఎగురవేస్తూ వస్తున్నారు. గత సర్పంచ్ల హయాంలో అక్కడ ప్రభుత్వ ఆవుల తొట్టి నిర్మాణం కూడా చేపట్టారు. ఈ అన్ని అంశాలు చూస్తే ఆ భూమి గ్రామానికి చెందినదేనని స్పష్టమవుతుందని గ్రామస్థులు అంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లోనే గ్రామానికి చెందిన గణపతి, దశరథ్ అనే ఇద్దరు వ్యక్తులు ఆ స్థలాన్ని ఆక్రమించి, అది తమ సొంతమని ప్రకటించడం వివాదానికి దారితీసింది. కొన్ని నెలల క్రితమే ఈ వివాదం ప్రారంభమైనప్పటికీ, ప్రస్తుతం అది తీవ్రమైన రూపం దాల్చింది. ఆ ఇద్దరు వ్యక్తులు భూమి తమదేనని చెబుతూ గ్రామస్థులతో వాగ్వాదాలకు దిగుతున్నారు. కేవలం మాటలకే పరిమితం కాకుండా, బెదిరింపులకు కూడా పాల్పడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామసభల్లో కూడా ఈ వివాదం ప్రతిసారి చర్చనీయాంశంగా మారుతోంది. ఒక వార్డు సభ్యురాలు అభివృద్ధి పేరుతో సర్పంచ్‌ను అవహేళన చేస్తూ మాట్లాడుతున్నారని గ్రామస్థులు అంటున్నారు. గ్రామ సమస్యల కంటే వ్యక్తిగత విభేదాలు, రాజకీయ ఒత్తిళ్లు ఎక్కువగా ప్రాధాన్యం పొందుతున్నాయని వారు విమర్శిస్తున్నారు. దీంతో గ్రామసభలు సక్రమంగా సాగకపోవడం, అభివృద్ధి పనులు నిలిచిపోవడం వంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయి.



**చట్టపరంగా వెళ్లాలన్నా వినిపించుకోరా?**

గ్రామ పెద్దలు, ప్రజలు కలిసి ఈ సమస్యను చట్టపరంగా పరిష్కరించుకుందామని పలుమార్లు సూచించినా, సంబంధిత వ్యక్తులు వినిపించుకోకుండా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. అధికారులు వచ్చి సర్వే నిర్వహించి భూమి యాజమాన్యాన్ని తేల్చాలని కోరినా, వారు అడ్డంకులు సృష్టిస్తున్నారని గ్రామస్థులు చెబుతున్నారు. ఈ వివాదాన్ని మరింత మలుపు తిప్పేలా, ఆ ఇద్దరు వ్యక్తులు తమపై కుల బహిష్కరణ జరిగిందంటూ ఆరోపణలు చేయడం గ్రామంలో చర్చనీయాంశమైంది. నార్లాపూర్,ఓ ప్రాంతాలకు చెందిన కొందరు నాయకులను ఆశ్రయించి, గ్రామస్థులు తమను అన్యాయంగా దూరం పెట్టారని ప్రచారం చేస్తున్నారని సమాచారం.అయితే, ఈ ఆరోపణలను గ్రామస్థులు పూర్తిగా ఖండిస్తున్నారు. ఇది కేవలం భూమి ఆక్రమణను కప్పిపుచ్చేందుకు చేస్తున్న ప్రయత్నమని వారు అంటున్నారు.కొంతమందికి డబ్బు ఆశ చూపించి, గ్రామస్థులపై, సర్పంచ్‌పై తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో గ్రామంలో వర్గాల మధ్య విభేదాలు పెరుగుతున్నాయి. కుటుంబంలోనే భిన్నాభిప్రాయాలు ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, అదే కుటుంబానికి చెందిన కొంతమంది పెద్దలు మాత్రం ఆ భూమి గతంలో గ్రామానికి దానం చేయబడిందని చెబుతున్నారు. దీంతో ఆ ఇద్దరు వ్యక్తుల వాదనలు మరింత అనుమానాస్పదంగా మారాయి. గ్రామస్థులు కొన్ని కీలక ప్రశ్నలను లేవనెత్తుతున్నారు. భూమి నిజంగా వారి సొంతమైతే, ఏండ్లుగా ప్రభుత్వ సదుపాయాలు అక్కడ ఎలా ఏర్పడ్డాయి? ట్రాన్స్ఫార్మర్, ఆవుల తొట్టి వంటి నిర్మాణాలు ప్రభుత్వ అనుమతి లేకుండా ఎలా జరిగాయి? కేవలం కొన్ని నెలల్లోనే భూమి తమదని ప్రకటించడం ఎలా సాధ్యం? ఈ వివాదం కారణంగా గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. చిన్న విషయానికే పెద్ద గొడవలు జరుగుతున్నాయని, పరిస్థితి అదుపులో లేకుండా పోతుందనే భయం గ్రామస్థుల్లో వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో గ్రామస్థులు అధికారులను ఆశ్రయిస్తున్నారు. భూమి యాజమాన్యంపై పూర్తి స్థాయి విచారణ జరిపి నిజానిజాలు వెలికితీయాలని కోరుతున్నారు. అవసరమైతే సర్వే నిర్వహించి, పత్రాల ఆధారంగా తేల్చాలని సూచిస్తున్నారు. అంతేకాకుండా, గ్రామంలో శాంతి భద్రతలు కాపాడేందుకు పోలీసుల జోక్యం కూడా అవసరమని భావిస్తున్నారు. పంచాయతీ కార్యాలయం నిర్మాణం ఆలస్యమవుతుండడంతో గ్రామాభివృద్ధి పనులు కూడా నిలిచిపోతున్నాయి. పథకాల అమలు, సమావేశాలు, ప్రజా సేవలు ఇవన్నీ ప్రభావితమవుతున్నాయి. గ్రామస్థులు మాత్రం ఒకే మాట చెబుతున్నారు మాకు రాజకీయాలు అవసరం లేదు. అభివృద్ధి కావాలని ఆశిస్తున్నారు. సరండి గ్రామంలో జరుగుతున్న ఈ భూ వివాదం కేవలం ఇద్దరు వ్యక్తుల మధ్య సమస్య కాదు... ఇది మొత్తం గ్రామాభివృద్ధిని ప్రభావితం చేస్తున్న అంశంగా మారింది. తక్షణమే అధికారులు జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించకపోతే, పరిస్థితులు మరింత విషమించే అవకాశం ఉంది. గ్రామ ప్రజల కల అయిన పంచాయతీ భవనం ఎప్పుడు సాకారం అవుతుందో అన్నది ఇప్పుడు పెద్ద ప్రశ్నగా మారింది.

## కేంద్రం కీలక నిర్ణయం..
### రెండేళ్ల లోపు వారికి దగ్గు మందు వాడకంపై నిషేధం..



న్యూఢిల్లీ: దేశంలోని చిన్న పిల్లల ఆరోగ్య రక్షణే లక్ష్యంగా కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఒక సంచలన నిర్ణయానికి సిద్ధమైంది. 'డ్రాఫ్ట్ నేషనల్ ఫార్ములరీ ఆఫ్ ఇండియా (చీఖీX) 2026' ప్రతిపాదనల్లో భాగంగా.. రెండేళ్ల లోపు వయసున్న చిన్నారులకు దగ్గు, జలుబు సిరప్‌లను వాడకూడదని కఠిన నిబంధనలు తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. 2025లో మధ్య ప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో కలుషిత దగ్గు మందుల కారణంగా ఎంతోమంది చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని కేంద్రం ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.రెండేళ్ల లోపు చిన్నారులకు దగ్గు మందు సిఫార్స్ చేయవద్దని నిపుణులు సూచిస్తున్నారు. ఒకవేళ మందులు ఇవ్వాల్సి వస్తే.. అర్హులైన డాక్టర్ల పర్యవేక్షణలో ఇవ్వాలని చెబుతున్నారు. దగ్గు మందుల్లో ఉండే కొన్ని రసాయనాలు.. ఐదేళ్ల లోపు పిల్లల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. రెండేళ్ల లోపు పిల్లల దగ్గుకు ఆవిరి పట్టడం, గోరు వెచ్చని నీరు, లిక్విడ్ ఆహారం ఇవాలని చెబుతున్నారు. ఈ డ్రాఫ్ట్ నిబంధనలు త్వరలో దేశ వ్యాప్తంగా అధికారికంగా అమలు కానున్నట్లు సమాచారం. అయితే ఇప్పటికే కొన్ని రాష్ట్రాలు దీనిపై అడ్వైజరీలు జారీ చేశాయి.

Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.